శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

కలెక్టరేట్లో చలివేంద్ర ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శుక్ల

నెల్లూరు కలెక్టరేట్,ఏప్రిల్ 16,ప్రభాతవార్త: ప్రస్తుతంఎండలు అధికంగా,ఉన్న నేపథ్యంలో ప్రజలకు తాగునీరు అందించడం అత్యంత అవ సరం అని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టోరేట్లోని జిల్లా గ్రామీనాభివృద్ధి సంస్థ కార్యాలయ ఎదుట వేసవిని ద్రష్టిలో పెట్టుకొని చలివేద్రం ఏర్పాటు చేసిన డిఆర్డీఏ కుఅభినందనలు తెలిపారు. చలివేంద్రం ప్రారంభోత్స వ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. చలివేంద్రాలు ప్రజలకు తక్షణ ఉపశమనాన్ని కలిగిస్తాయన్నారు. వడదెబ్బకు ప్రజలు గురికాకుండా నివారణపై ప్రజల్లో అవగాహన పెంచాలి వేసవి తీవ్ర దృష్ట్యా ప్రజలందరూ అత్యవసరమైతేనే బయటికి రావాలని, టోపీలు లేదా గొడుగులు దగ్గర ఉంచుకోవాలి. తమ వెంట తప్పనిసరిగా వాటర్ బాటిల్ ఉంచుకోవాలి. బస్స్టేషన్లు, రద్దీప్రదేశాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలి అన్నారు. స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారులు ముందుకు వచ్చి మజ్జిగ అందిస్తూ చలివేంద్రాలు విరివిగా ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బోర్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు, అన్ని వాటర్ స్కీమ్స్ సక్రమంగా పనిచేసేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లుకు పలువురికి చలివేద్రంలో ఏర్పాటు మజ్జిగను అందచేసారు. త్రాగునీటిని స్వయంగా గ్రాసులో పట్టుకొని త్రాగారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి నాగరాజకుమారి, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, ఏప్రిల్16, ప్రభాతవార్త: మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 0క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తు తం జలాశయం లో 58.622టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్సికి 0, ఎన్ఎఫ్సికి 50, పెన్నా డెల్టా 0 క్యూసెక్కు ల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం97.803మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ తెచ్చింది నారా చంద్రబాబు నాయుడు

సహకరించింది ముప్పవరపు వెంకయ్య నాయుడు

నెల్లూరు జిల్లా టిడిపి అధ్యక్షులు బీద రవిచంద్ర

నెల్లూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త-వైద్యం మా కాల్స్ ...మీ కాల్స్ లాంటివి కావులే జగన్...మా ఫోన్ కాల్స్ లో ఉండేది పండుగ శుభాకాంక్షల డేటానే, వివేకా హత్య తర్వాత వేకువ జామున మీ సతీమణికి వచ్చిన "కాల్" లోనే అసలు "డేటా" ఉంది ఫోన్ కాల్ డేటా పేపర్ చూపిస్తూ వాడొక ఎంపీ... వీడొక ఎమ్మెల్యే...అంటూ (బీద సోదరులు) గురించి సంస్కారహీనంగా మాట్లాడతావా? నువ్వు కూడా ఎమ్మెల్యే లేదా మాజీ ముఖ్యమంత్రివే కదా.నువ్వె వడివి గొట్టం" అని మేం అనలేమా జగన్ ? జగన్ లా నోటికొచ్చినట్టు, నిరాధారంగా మాట్లాడేందుకు మాకు సంస్కారం అడ్డువస్తోంది.తల్లి, చెల్లి శీలాన్ని సొంత సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేసిన దుర్మార్గుల నుండి మేము ఇంతకన్నా ఏం ఆశించగలం.సాగర్ డిఫెన్స్ అకాడమీ వల్ల మత్స కార గ్రామాల ప్రయోజనాలకు , మత్స్యకారుల హక్కులకు భంగం కలిగితే ముందు నిలబడి పోరాడే తొలి వ్యక్తి బీద రవిచంద్ర నే ప్రతిపక్ష హోదా కోల్పోయేందుకు, బెంగళూరులో జగన్ దుప్పటి కప్పుకుని ఏడ్చేందుకు కారకుడు, చంద్రబాబు కుమారుడు నారా లోకేష్

మత్స్యకారులకు ద్రోహం చేసిన చరిత్ర నీది, నీ అయ్య వైఎస్సార్ది. మత్స్యకారులకు మేలు జరిగింది అంటే అది కేవలం చంద్రబాబు హయాంలోనే.జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ తెచ్చింది నారా చంద్రబాబు నాయుడు సహకరించింది ముప్పవరపు వెంకయ్య నాయుడు.... టిడిపి తెచ్చిన హార్బర్ కు టెండర్లు పిలుచుకొని, కాంట్రాక్టులు చేసుకున్న పార్టీ వైఎస్ఆర్సీపి.నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య,ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ జడ్ శివప్రసాద్ ,డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర రావు యాదవ్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్,టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, చెంచల బాబు లతో కలిసి శాసనమండలి సభ్యులు, నెల్లూరు జిల్లా టిడపి అధ్యక్షులు బీద రవిచంద్ర విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీద మాట్లాడుతూ.

నెల రోజులుగా ఫిషింగ్ హార్బర్, కారైకల్ బోట్ల మాయం అంశాలపై వైస్సార్సీపీ నీచ రాజకీయాలు చేస్తున్నా...మత్స్యకార గ్రామాల సాంప్రదాయాలు, కట్టుబాట్లపై ఉన్న గౌరవంతో తెలుగుదేశం పార్టీ నేతలు స్పందించలేదుసాగర్ డిఫెన్స్ అకాడమీకి నారా లోకేష్ శంకుస్థాపన చేసి వెళ్ళాక అనేక అపోహలు,అనుమానాలు కల్పించి గందరగోళం సృష్టించేందుకు వైస్సార్సీపీ అనేక ప్రయత్నాలు చేస్తోంది.నిన్న వైయస్ జగన్ జువ్వలదిన్నె హార్బర్ ప్రాంతానికి వచ్చి బోట్ల చోరీకి సంబంధించి బీద సోదరుల కాల్ డేటా అంటూ ఓ కాగితం చూపారు.

ఆకాల్ డేటాలో అసలు ఏముందని జగన్ ను ప్రశ్నిస్తున్నా జనవరికి, సంక్రాంతికి శుభాకాంక్షలు చెప్పేందుకు చేసిన కాల్స్ తప్ప కొత్తగా ఏమున్నాయి ఆ కాల్ డేటా లో ఆ గ్రామాన ఫిబ్రవరి 28 న, కొంత మంది కావలి వైస్సార్సీపీ నేతలు ఇతర రాష్ట్రాలను కేంద్రంగా చేసుకుని నడుపుతున్న క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ రాకెట్ పై జిల్లా ఎస్పీ ఆదేశాలతో పోలీసులు అరెస్టులు చేశారు.గ్రామంలో తలెత్తిన సమస్యలతో ఎంపీకి, స్థానిక ఎమ్మెల్యేకు, నాకు ఫోన్లు చేసి సమస్య పరిష్కరించాలని మత్స్యకారులు కోరారు.... అంతకుమించి ఏ సంభాషణ ఉంది ఆ

ఫోన్ కాల్స్ లోమాజీ ముఖ్యమంత్రి కాల్ డేటా కాగితం చూపించి నోటికొచ్చినట్టు మాట్లాడి వెళ్లారు... లోకేష్, బీద సోదరులు కలిసి ఈ బోట్ల చోరీకి కుట్ర పన్నారని నిరాధార ఆరోపణలు చేశారు.బోట్ల చోరీ పై తక్షణమే విచారణ జరిపించాలని, ఇది తన పరువు ప్రతిష్టలకు సంబంధించిన విషయమని బీద మస్తాన్ రావు స్పష్టంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఇదివరకే కోరి ఉన్నారు.

మీ కుటుంబానికి ఊడిగం చేసి, తన అన్న ముఖ్యమంత్రి కావడానికి జీవితకాలం కష్టపడిన వైఎస్ వివేకానంద రెడ్డిని చంపినప్పుడు వచ్చిన తొలికాల్ మీ సతీమణి కి కాదా జగన్ వైఎస్ వివేకానంద రెడ్డి చనిపోయినప్పుడు, వేకువజామున మొదటగా తెలిసింది మీకు, అజయ్ కల్లం రెడ్డి, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు కే కదా జగన్? మా ఫోన్ కాల్స్ మీకు వచ్చిన కాల్స్ లాంటివి కాదులే జగన్

హార్బర్ లో రెండు సంవత్సరాలుగా పనిజరగడం లేదని జగన్ చెప్పారు.. మీ ఎంపీ, నెల్లూరు జిల్లా వైస్సార్సీపీ ఇన్చార్జ్ మేడా రఘునాథ్ రెడ్డి చేత పనులు ఎందుకు చేయించలేకపోయారు జగన్? చేయని పనులకు 2024 మార్చి నాటి వరకు మొత్తం దోచేశారు.మీరంతా హార్బర్ లో ఊడ్చుకుపోతే పనులు మాత్రం మేము చేస్తున్నాం... రోడ్లు లేవు, బ్రిడ్జిలు లేవు...మీ ఎంపీ మేడా రఘునాథరెడ్డి పనులు చేయకపోతే అందుకు కారణం మేమా జగన్ 2019 ఎన్నికల అప్పులు, నువ్వు ఇచ్చిన హార్బర్లలో విజిలెన్స్ విచారణకు కు సిద్ధమా జగన్? మీ ఎంపీ ఫిషింగ్ హార్బర్లను ఎలా నిర్మించారన్న విషయం పై విజిలెన్స్ ఎంక్వయిరీకి సిద్ధమా 1250 బోట్లు హార్బర్ కి తెచ్చేవాడివా జగన్ ! తెప్ప, వల, బోట్, మోపెడ్, సైకిల్, ఐస్ బాక్సులలో ఏ ఒక్కటైనా మత్స్యకారులకు ఇచ్చావా? నీకు చంద్రబాబు, లోకేష్ లకు వార్నింగ్ ఇచ్చే అర్హత ఉందా

మత్స్యకారులకు ఏదైనా చేశామని చెప్పుకునే హక్కు, ధైర్యం మాకుంది... మత్స్యకారులకు మేలు చేసి చూపించిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకు ఉంది.

మత్సకారులకు ద్రోహం చేసిన కుటుంబం వైఎస్ కుటుంబం. నీ తండ్రి వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్లలో జువ్వలదిన్నెకు ఫిషింగ్ హార్బర్ శాంక్షన్ ఇవ్వలేదు.

2008లో సోనియాగాంధీ పోర్టును ప్రారంభిస్తే, తక్షణమే ప్రారంభం కావాల్సిన ఫిషింగ్ హార్బర్ ఎందుకు ప్రారంభం కాలేదు? అడ్డుకున్నది నాటి ముఖ్యమంత్రి, మీ తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాదా జగన్ జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను ఇచ్చింది చంద్రబాబు...సహకరించింది ముప్పవరపు వెంకయ్య నాయుడు, టీడీపీ తెచ్చిన హార్బర్లకు టెండర్లు పిలుచుకుని కాంట్రాక్టులు చేసుకున్న పార్టీ వైఎస్ఆర్సిపి. మత్స్యకారులకు వైఎస్ కుటుంబం చేసిన ద్రోహం గడపగడపకు తిరిగి చెప్పగలం... మత్స్యకార గ్రామాల సాంప్రదాయాలు, కట్టుబాట్లను గౌరవించి నెల రోజులుగా మౌనంగా ఉన్నాం.

జనాభా గణనకు శిక్షణ తరగతులు కమిషనర్ వైఓ.నందన్

నెల్లూరు కార్పోరేషన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ.నందన్ స్థానిక వైఎంసి ప్రాంగణంలోని మూడు రోజులు పాటు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు(వార్డుసచివాలయ కార్యదర్శులు) జరగనున్న జనాభాగణన శిక్షణ తరగతులు నిర్వహణ తీరును స్వర్ణ, గ్రామ వార్డు సచివాలయాల అదనపు కమిషనర్ హిమబిందు సన్సెస్ ప్రత్యేక అధికారి రాజేంద్రప్రసాద్లతో కలసి గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నేటినుంచి ప్రారంభమయ్యే స్వీయ నమోదు (సెల్ఫ్ఎన్యుమరేషన్)జనాభా గణన శిక్షణలో కార్యక్రమంపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకొని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. స్వీయ నమోదు కార్యక్రమం ద్వారా ఇంటింటి జనాభా సేకరణకు అవసరమైన పరిజ్ఞానంపై పూర్తి స్థాయిలో అవగాహన పెంపొందించుకోవచ్చుని కమిషనర్ సిబ్బందికి సూచించారు. జనాభా గణన ప్రశ్నావళి వివరాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకొని మే నెల 1వ తేది నుంచి జరగనున్న ఇంటింటి జనాభా సేకరణ, ఇండ్ల జాబితా సర్వేను పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని కమిషనర్ సూచించారు. జనాభా గణన స్వీయ నమోదుకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన వెబ్సైట్ సెన్స్జిఓవి.ఇన్ లింకు ద్వారా అన్లైన్లో ప్రశ్నావళిని పూర్తి చేసి వివరాలను నమోదు చేసుకోవాలని మూడురోజుల పాటు అందించనున్న శిక్షణలో పూర్తిస్థాయి జనాభా గణన అంశంపై అవగాహన పెంచుకొని సర్వేలో ఉన్నత ప్రతిభ కనబరచాలని, ప్రజల నుంచి సంపూర్ణ సహకారంతో వారి పూర్తివివరాలను సేకరించాలని కమిషనర్ సూచించారు.

జగన్మోహన్రెడ్డిని విమర్శించడం కాదు అభివృద్ధిపై దృష్టి పెట్టండి

మా విగన్ పై చర్చకు సిద్ధమా

- మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్రెడ్డి

మర్రిపాడు, ఏప్రిల్16,ప్రభాతవార్త: వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు వైఎస్జగన్మోహన్రెడ్డి ప్రతిపాదించిన రాజధాని మావిగన్పై ఆత్మకూరు ఎమ్మెల్యే మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో ఎక్కడైనా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్రెడ్డి పేర్కొన్నారు. లేస్తే 11సీట్లు అంటున్నారు ఇప్పుడే ఆత్మకూరులో ఎన్నికలు పెడ దాం మీరో మేమో ప్రజలే చెబుతారని, ముందు ఆత్మకూరులో చేస్తానన్న అభివృద్ధిపై దృష్టి సారించి ప్రజ లకు మేలు చేసేలా చూడండి అంటూ ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్రెడ్డి సవాల్ చేశారు. మర్రిపాడు మండలం పల్లవోలు, తిక్కవరం గ్రామంలో గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు వైఎస్ఆర్సిపి అధికారంలో ఉన్న సమయంలో జువ్వలదిన్నె హార్బర్ను జగన్మోహన్రెడ్డి 90శాతం పనులు పూర్తిచేయించి ప్రారంభోత్స వానికి సిద్ధం చేసి మత్స్యకారుల కోసం ఏర్పాటు చేశారని అయితే కూటమి ప్రభుత్వం మిగిలిన 10శాతం పనులు పూర్తి చేయకుండానే దాన్ని ప్రవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు సిద్ధమైందన్నారు. ఇలా చేస్తే స్థానిక మత్స్యకారులు హార్బర్లో ఏం చేయాలన్నా అక్కడి మౌళిక సదుపాయాలను వినియోగించుకోవాలన్నా, ప్రవేట్ వ్యక్తుల వద్ద అనుమతి తీసుకోవాల్సి వస్తుందని దీంతో జగన్మోహన్రెడ్డి ఆ హార్బర్ను ప్రవేట్ వ్యక్తులకు ఇవ్వవద్దంటూ చెప్పారని, స్థానిక మత్స్యకారులకు నష్టం కలిగేలా ఎవరు ప్రయత్నించినా రాబోయే వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ఊరు కునేది లేదని స్పష్టం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వారి స్వలాభం కోసమే ఇలా ప్రవేటీకరణ చేసుకుం టుందన్నారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మావిగన్లో ఒక అంశాన్ని తీసుకొని జగన్మోహన్రెడ్డి మళ్ళీ అధికారంలోకి రారని, 11సీట్లు గెలుచుకోలేరని చెబుతున్నారని అయితే ఆత్మకూరు నుండి ఇప్పుడే ఎన్నికలు నిర్వహిస్తే ఎవరు గెలుస్తారో తెలుస్తుందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో అనేక రకాల మాఫియాలు ఉన్నాయని, ఇసుకమాఫియా, మట్టిమాఫియా విజృంభిస్తుందని ప్రతి మండలంలో ఇసుక అక్రమ రవాణా జరుగుతూనే ఉందన్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రిప్పర్ ఢీకొన్న ఘటనలో ఏడుమంది చనిపోతే ఇప్పటివరకు కారుకులైన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని , దోపిడికి ఇది పరాకాష్టలా నిలుస్తుందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో మంత్రి ఆనం అధికారంలోకి రాకముందు సోమశిల జలాశయం పనులు జరగలేదంటూ ఆఫ్రాన్ పనులు జరగకపోతే భారీ నష్టం జరుగుతుందని చెప్పిన ఆయన అధికారంలోకి వచ్చిన రెండేళ్ళకు కూడా ఒక అంగుళం పని కూడా చేయించలేకపోయారని , హైలెవల్ కెనాల్ విషయంలో కూడా ఇంతేనని ఇలా చెప్పుకుంటూ పోతే నియోజకవర్గంలో ఏ ఒక్క పని కూడా ముందుకు సాగక ఎక్కడికక్కడ నిలిచిపోయి ఉన్నాయన్నారు. ముందు ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని ఆ తర్వాత జగన్మోహన్రెడ్డిపై విమర్శలు చేయవచ్చని ప్రజలు అంతా గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో వాళ్ళే అన్నింటికి సమాధానం చెబుతారన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణా చర్యలను సత్వరమే చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త రోడ్డు ప్రమాదాల నుంచి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా రోడ్డు ప్రమాదాల నివారణా చర్యలను సత్వరమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ డాక్టర్ అజిత వేజండ్ల నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడం, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించేందుకు ప్రత్యేక దృష్టిపెట్టాలని కమిటీలోని అధికారులకు సూచించారు. రాంగ్ రూట్లో వచ్చే ప్రయాణికులపై కఠిన చర్యలు తీసుకొని, వాహనాలను సీజ్ చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. గత సమావేశంలో చర్చించిన విధంగా జిల్లాలో తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ఎన్హెచ్ అధికారులు చాలావరకు నివారణ చర్యలు చేపట్టారని అభినందించారు. ఇంకా అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, రేడియం పెయింటింగ్ వేయాలని సూచించారు. నెల్లూరు కృష్ణపట్నం రోడ్డు మార్గంలో స్పీడ్ బ్రేకర్లు, పనులు వేగంగా పూర్తి చేయాలి అన్నారు. అన్ని మార్గాల్లో కూడా విద్యుత్ లైట్లు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్కు సూచించారు. నెల్లూరు ఆర్టీసీ బస్టాండు వద్ద లోపలికి వెళ్లేటప్పుడు, బయటకు వచ్చేటప్పుడు బస్సులు నిలపకుండా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారిపై వాహనాలు నిలపకుండా కృష్ణపట్నం పోర్టు రోడ్డు వద్ద ప్రస్తుతానికి వాహనాలు నిలుపుకోవాలని, త్వరలోనే ప్రభుత్వ భూమిని గుర్తించి వాహనాలు నిలిపేందుకు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ చెప్పారు. నెల్లూరు నగర పరిధిలోని మద్రాసు బస్టాండు, ఆర్టీసీ, ఆత్మకూరు బస్టాండ్, స్టోన్ హౌస్పేట ప్రధాన కూడళ్ల వద్ద రోడ్డు మార్జిన్ ఆక్రమణలు లేకుండా వీధివ్యాపారులు ఎక్కువ సమయం ఉండకుండా ట్రాఫిక్ నివారణకు మున్సిపల్ కార్పొరేషన్, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా పరిశీలించి చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో గత మూడు నెలలుగా జరిగిన ప్రమాదాల తీరుతెన్నులు, నివారణకు చేపట్టాల్సిన చర్యలపై అధ్యయనం చేసి చాలా వివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఎస్పీ అజిత వేజెండ్ల, పోలీసు అధికారులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. గత మూడు నెలలుగా 98 రోడ్డు ప్రమాదాలు జరిగాయని, ఈ ప్రమాదాలను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం సహకారంతో చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, ఎఎస్పీలు దీక్ష, సౌజన్య, మున్సిపల్ కమిషనర్ నందన్, ఆర్టీవో మదాని, ఎన్హెచ్ఎ పిడి ఎంకె చౌదరి, పోలీసుశాఖ అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రంధాలయంకి అన్ని వసతులు సమకూరుస్తాం

- నెల్లూరు జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్పర్సన్ మేకపాటి శాంతికుమారి

- చైర్పర్సన్ తండ్రి జ్ఞాపకార్ధంగా జిల్లా కేంద్ర గ్రంధాలయంకి రిఫ్రిజిరేటర్

నెల్లూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త-వైద్యం ఎండలు తీవ్రత ఎక్కువ ఉండడంతో గ్రంధాలయ పాఠకులకు, కాంపిటేటివ్ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కోసం నెల్లూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ మేకపాటి శాంతికుమారి వారి తండ్రి స్వయం పాకుల గోపాలకృష్ణయ్య జ్ఞాపకార్ధంగా గ్రంధాలయానికి రిఫ్రిజిరేటర్ అందజేశారు. గ్రంధాలయానికి అన్ని వసతులు సమకూర్చేలా కృషి చేస్తానని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్పర్సన్ మేకపాటి శాంతి కుమారి అన్నారు.

అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్ధులకు జిల్లా కలెక్టర్ ప్రశంసలు

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల్లోని విద్యార్థులు జరిగిన మార్చి నెల ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా వారిని కలెక్టర్ హిమాన్షు శుక్ల కలెక్టరేట్లోని తన ఛాంబర్లో ప్రశంసా పత్రాలను అందజేసి సత్కరించడం జరిగినది. భవిష్యత్తులో మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి బంగారు భవిష్యత్తును సొంతం చేసుకోవడానికి ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఆ దిశగా అడుగులు వేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారి పి వెంకట లక్ష్మి పాల్గొన్నారు.

నెల్లూరు జిల్లాలో వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు ప్రాధాన్యం



నెల్లూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు జిల్లా విద్యుత్ భవన్లో ఈ రోజు నిర్వహించిన సమావేవంలో జిల్లా సూపరిం టెండెంట్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం జిల్లాలో వ్యవ సాయ విద్యుత్ సర్వీసుల ప్రగతి పై వివరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షే మాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో మొత్తం 966 వ్యవసాయ విద్యుత్ సర్వీసులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కావలి డివిజన్లో 170, ఆత్మకూరు డివిజన్లో 213, నెల్లూరురూరల్ డివిజన్లో 325, కోవూరు డివిజ న్లో 76, గూడూరు డివిజన్లో 182 సర్వీసులు అందించబ డ్డాయని వివరించారు. ఇక 2025-26 ఆర్థిక సంవత్సరంలో గణనీయంగా 5897 వ్యవసాయ విద్యుత్ సర్వీసులు విడుదల చేయడం ఒక విశేషమైన సాధనగా పేర్కొన్నారు. కావలి డివిజన్లో 570, ఆత్మ కూరు డివిజన్లో 3160, నెల్లూరు రూరల్ డివిజన్లో 1297, కోవూరు డివిజన్లో 308, గూడూరు డివిజన్లో 562 సర్వీ సులు అందించబడ్డాయని వివరించారు. 2025-26 ఆర్థిక సం వత్సరంలో ఈ స్థాయిలో వ్యవసాయ విద్యుత్ సర్వీసులను విడుదల చేయడం నిజంగా ఒక గొప్ప

- 2024-25 ఆర్థిక సంవత్సరంలో 966 వ్యవసాయ సర్వీసుల మంజూరు
- 2025-26 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో 5897 సర్వీసుల విడుదల
- డివిజన్ వారీగా సర్వీసుల వివరాలు
- రైతుల పట్ల ప్రభుత్వ నిబద్ధత
- విద్యుత్ శాఖ మంత్రి సూచనలు
- రైతుల సమస్యలపై తక్షణ చర్యలు
- ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ ఆదేశాలు
- పెండింగ్ సర్వీసులు త్వరలో పూర్తి
- ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా ప్రత్యేక వ్యవసాయ ఫీడర్లు
- పీఎం- కుసుమ ద్వారా 24వేల వ్యవసాయ పంపుసెట్లుకు సోలార్ విద్యుత్

శుభ పరిణామమని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్కి నెల్లూరు జిల్లా రైతులు రుణపడి ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఇంత భారీ స్థాయిలో సర్వీసులు విడుదల చేయడం ఇప్పటి వరకు ఎప్పుడూ జరగలేదని, సూపరింటెండింగ్ ఇంజనీర్గా ఇది తనకు గర్వకారణమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహ కారం ఎప్పటికప్పుడు లభిస్తోందని, గౌరవ విద్యుత్ శాఖ మం త్రి గొట్టిపాటి రవికుమార్ ప్రతి సమావేశంలో మనది రైతు ప్రభుత్వం, ప్రతి రైతుకు మేలు చేయాలి అని పదే పదే సూచనలు ఇస్తూ, విద్యుత్ సంస్థకు మంచి పేరు రావాలని, రైతు లను ఎవరు ఇబ్బంది పెట్టకూడదని స్పష్టంగా ఆదేశిస్తున్నారని తెలిపారు.అలాగే ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ లోతేటి శివవంకర్, ఐఏఎస్ ప్రతి సమావేశంలో రైతుల పట్ల ప్రత్యేక గౌరవం చూపాలని, రైతులను ఎవరైనా ఇబ్బంది పెట్టినట్లయితే వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఇప్పటికే పలు మార్లు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఇక జిల్లాలో దాదాపు 1000 వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు సంబంధించి రైతులు దరఖాస్తు చేసుకోగా, వాటికి ఎస్టిమేట్లు తయారు చేసి డిమాండ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. కావలి డివిజన్లో 135, ఆత్మకూరు డివిజన్లో 474, నెల్లూరు రూరల్ డివిజన్లో 268, కోవూరు డివిజన్లో 64, గూడూరు డివిజన్లో 69 సర్వీసులు ప్రాసెస్లో ఉన్నాయని, అవి కూడా అతి త్వరలోనే విడుదల చేయబడతాయని తెలిపారు. రైతులకు ఏదైనా సమస్య ఎదురైతే నేరుగా తమను సంప్రదించవచ్చని, ఎవరైనా ఇబ్బంది పెడితే నిర్భయంగా తెలియజేయాలని సీఎండీ సూచించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ విద్యుత్ సర్వీసులపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో ఆర్డీఎస్ఎస్ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని జిల్లా సూపరిం టెండింగ్ ఇంజనీర్ తెలిపారు. ఈ పథకం రైతులకు ఎంతో మేలు చేసే వరంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. గతంలో విద్యుత్ ఫీడర్లు మిక్స్గా ఉండి గృహ, పరిశ్రమలు, వ్యవసాయ అవసరాలకు ఒకే ఫీడర్ ద్వారా విద్యుత్ సరఫరా జరుగుతుండేది. అయితే ప్రస్తుతం ఆర్డీఎస్ఎస్ పథకం కింద మిక్స్ ఫీడర్లను వేరు చేసి, వ్యవసాయానికి ప్రత్యేక ఫీడర్లు ఏర్పాటు చేయడం జరు గుతోందని తెలిపారు. దీని ద్వారా గృహ, పరిశ్రమల విద్యుత్ సరఫరాకు సంబంధం లేకుండా వ్య వసాయానికి నిరంతరంగా, నాణ్యమైన విద్యుత్ అందించడమే ఈ పథకం ప్రధాన లక్ష్య మని వివరించారు. ఈ మార్పుతో రైతులు మెరుగైన విద్యుత్ సరఫరా పొందుతూ, వ్యవసాయ కార్యకలాపాలను సులభంగా నిర్వహించగలుగు తారని తెలి పారు. పీఎం కుసుమ పథకం కింద జిల్లాలో 437 ఎకరాలభూమిని సేకరించి సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేపడుతున్నట్లు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని వ్యవసాయ వినియోగ దారులకు నాణ్యమైనవిద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ 437 ఎకరాల ద్వారా ఉత్పత్తి అయ్యే సోలార్ విద్యుత్ను సు మారు 24000 వ్యవసాయ పంపు సెట్లకు అందించేందుకు ప్ర భుత్వం చర్యలు తీసుకుం టోందని తెలిపారు. ఇప్పటికే భూమి సేకరణ ప్రక్రియ పూర్తి దశకు చేరుకుందని, త్వరలోనే ఈ ప్రాజెక్టులకు భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ పథకం రైతులకు ఒక గొప్ప అవకాశంగా మారి, భవిష్యత్తులో స్థిరమైన నాణ్యమైన విద్యుత్ సరఫరాకు దోహదపడుతుందని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ విద్యుత్సర్వీసులు వేగంగా మంజూరు చేస్తున్నందుకు పలువురు రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఆత్మకూరు డివిజన్లోని చెర్లో ఎడవల్లి గ్రామానికి చెందిన **పిన్నమరెడ్డి కోదండరామిరెడ్డి మాట్లాడుతూ** తమకు వ్యవసాయ విద్యుత్ సర్వీసులు తక్షణమే మంజూరు చేసినందుకు విద్యుత్ శాఖ అధికారులకు, ముఖ్యంగా సీఎండీకి, ఎస్ఈకి ఈఈ కి కృతజ్ఞతలు తెలిపారు. కావలి కొల్లు గ్రామానికి చెందిన **కముజుల సుబ్బారెడ్డి మాట్లాడుతూ** తాము అగ్రికల్చర్ సర్వీసులకు దరఖాస్తు చేసిన వెంటనే ఎస్టిమేట్ తయారు చేసి, చెల్లింపులు చేసిన తర్వాత తక్షణమే ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి లైన్లాగి సర్వీస్ మంజూరు చేయడం జరిగిందని తెలి పారు. ఈ వేగవంతమైన సేవలపై విద్యుత్ శాఖకు ధన్యవా దాలుతెలియజేశారు.ఇక అల్లీపురం గ్రామానికి చెందిన **రవీంద్రరెడ్డిమాట్లాడుతూ** తాము దరఖాస్తు చేసిన కొద్దిరోజుల్లోనే వ్యవ సాయ విద్యుత్ సర్వీస్ మంజూరు చేయడం జరిగిందని, ఇంత త్వరగా సేవలు అందించడం ఇంత వరకు చూడలేదని తెలి పారు. విద్యుత్ శాఖ తీసుకుంటున్న వేగవంతమైన చర్యలపై వారు సంతోషం వ్యక్తం చేశారు.

పిల్లల మేధో వికాసానికి పోషణే పునాది

కొడవలూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: మండలంలోని తలమంచి గ్రామం అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం ద్వారా చిన్నా రుల అభివృద్ధిపై ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగభూ షణమ్మ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.ప్రారంభ దశలోనే సరైన పోషకాహారం, తగిన సంరక్షణ లభిస్తే పిల్లల మెదడు సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పిల్లల భవిష్యత్ ఆరోగ్యం, మేధో వికాసం పోషణపైనే ఆధారపడి ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో చిన్నారులకు వివిధ కార్యకలా పాలు నిర్వహించి తల్లులకు మెదడు అభివృద్ధి తీరు, పోషణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం పిల్లల బరువును కొలిచి వయసుకు తగిన ఎత్తు, బరువు ఉన్నదీ లేదీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు బి.విజయలక్ష్మి టి. రాజేశ్వరి,డి.కృష్ణవేణి మరియు డాక్టర్ ఎస్ కే రేష్మా, ఏఎన్ఎం జె. షీలా, సిబ్బంది వినీలావిక్టోరియా, మోనిక, ఆయాలు పి. మాధురి,కె. లావణ్య, తల్లులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కావాల్సిన అన్ని వసతులు పూర్తిస్థాయిలో ఉన్నాయని, వీటిని తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జీసీడీవో శాంతకుమారి అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనా థమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం ఆమె విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన విద్యాకిట్లు, బలవర్ధకమైన పౌష్టికాహారం ఉచితంగా అందజేస్తున్నారన్నారు. ముఖ్యంగా బోధనలో మంచి మెళుకువలు శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన అందిస్తున్నారన్నారు. అదేవిధంగా క్రీడా మైదానాలు ఉన్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు కూడా వారి పక్క ఇళ్లలో ఉన్న విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల విషయాలపై అవగాహన కల్పించి వారు కూడా పాఠశాలలో చేర్చేలా తగు చొరవ తీసుకోవాలన్నారు..ఈ పాఠశాలలో ఉన్న ఒకేషనల్ కోర్సులను కూడా ఆమె నిశిత పరిశీలన చేపట్టి పలు సూచనలు చేశారు. పదవ తరగతి పూర్తయ్యే లోగా ప్రతి విద్యార్థినికి స్వయం ఉపాధి రంగాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా ఒకేషనల్ ట్రైనర్స్ తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలో కూడా లేని వసతులు ఈ పాంశాలలో ఉన్నాయని, ఇటువంటి మంచి అవకాశాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మనబడి-జ్ఞానబాట కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రతిభా పాఠవాలు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉర్దూ ఏఎంవో ఖరీమ్ ఖాన్, ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి పలు సూచనలు చేశారు.

అంబర్ పేట శ్రీనివాస్‌యాదవ్ పైచర్యలు తీసుకోవాలి

వెంకటాచలం ఏప్రిల్ 16 ప్రభాతవార్త డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై నారా లోకేష్ బాబు పై అనుచిత వ్యాకలు చేసిన అంబర్ పేట శ్రీనివాస్ యాదవ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో వెంకటాచలం పోలీస్స్టేషన్లో సిఐ సుబ్బారావుకు ఫిర్యాదు చేశారు. కులాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడిన శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా సిఎం చంద్రబాబునాయుడు జన్మదినవేడుకల ఏర్పాట్లు

ఆత్మకూరు, ఏప్రిల్16,ప్రభాతవార్త: ఈనెల 20న ఆత్మకూరులోని ఎఎంసి ప్రాంగణంలో పండుగలా నిర్వహించబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల ఏర్పాట్లను గురు వారం టిడిపి నాయకులు రంగమయూర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నిండునూరేళ్ళు సంతోషంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని సుపరిపాలన వైపు నడిపిం చేందుకు భగవంతుడు శక్తి,యుక్తులు, సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సారధ్యంలో ప్రత్యేక హోమాలు పూజాది కార్యక్రమాలను నిర్వహించనున్నారని, ఈకార్యక్రమానికి పార్టీ శ్రేణులంతా ఉత్సాహంగా పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఆడపిల్లకు ధైర్యం శక్తి యాప్

మనుబోలు ఏప్రిల్ 16 ప్రభాతవార్త : ఉన్నతాధికారులు ఆదేశాలతో మనుబోలు ఎస్ఐ శివరాకష్ ఆధ్వర్యంలో పొదలకూరు సిఐజి వెంకట్రావ్ స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మహిళలు చిన్నారులు భద్రత రక్షణ గురించి శక్తి యాప్ గురించి మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.శక్తి టీం ద్వారా యాప్‌ను పోనలలో ఇన్స్టాల్ చేసి యాప్ గురించి అవగాహన కల్పించారు. ఇలాగే శక్తి టీం ప్రతి గ్రామంలోకి వెళ్లి యాప్ గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తా మన్నారు. ఆపరేషన్ చిన్నారి తల్లి అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని సిఐ వెంకట్రావ్ తెలిపారు. పసిపిల్లలను ఆడప్లిలలను ఒంటరిగా వదల కండి ఎవర్ని నమ్మవద్దు అని పిల్లలని మోసం చేసే లైంగిక నేరగాళ్లు ఉంటారని చుట్టు పక్కల వ్యసనపరులను గుర్తించి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమంలో శక్తి యాప్ ఇంచార్జి ఏఎస్ఐ సుబ్బరాజు ,ఇంచార్జి ఎంపిడిఒ ముజిబున్నీసా, వనజాక్షి, రాజమ్మ,మహిళ పోలీసు సుప్రియ పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

19న పాలిసెట్ మోడల్ పరీక్ష గీతాంజలి పాలిటెక్నిక్‌కళాశాలలో



కోవూరు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులో చేరనున్న విద్యార్థులకు వారి ప్రవేశానికి సంబంధించి ఏప్రిల్ 25వ తేదిన జరుగుతుందని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. మహేంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాలిసెట్ పరీక్షా సరళిని అర్థం చేసుకోవడానికి విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో గీతాంజలి పాలిటెక్నిక్ కళాశాల యాజమాన్యం ఏప్రిల్ 19 ఆదివారం 11 నుంచి 1 గంట వరకు పాలిసెట్ మోడల్ పరీక్ష 120 మార్కులకు సంబంధించి నిర్వహించడం జరుగుతుందన్నారు. పాలి టెక్నిక్ చేరే విద్యార్థులు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల సౌలభ్యం కోసం నెల్లూరు సిటీ, ఆత్మకూరు, సంగం, బుచ్చి నుంచి కాలేజీకి వచ్చి పరీక్ష రాసేందుకు ఉచిత బస్సుతో పాటు మధ్యాహ్న భోజనం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విద్యార్థులకు ఆసక్తికరమైన నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.

మోతాదుకు మించి యూరియా వాడరాదు

కోవూరు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : వ్యవసాయం సాగు చేసే రైతులు తమ ఇష్టానుసారంగా అధిక యూరియా వాడడం వలన అనేక ఇబ్బందులు ఉన్నాయని సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత తెలిపారు. కోవూరులోని రైతు సేవా కేంద్రంలో బుధవారం అధిక యూరియా వాడడం వలన కలిగే నష్టాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు మోతాదుకు మించి యూరియా వాడడం వలన నేల , నీరు, వాయు కాలుష్యం అవుతుందన్నారు. వరిలో ఎకరానికి 3 బస్తాలు మాత్రమే వాడుకోవాలన్నారు. ఆ విధంగా కాకుండా ఎక్కువ మోతాదులో యూరియా వాడితే చీడ పీడలు త్వరగా ఆశిస్తాయని ఈ కారణంగా పురుగు మందుల ఖర్చు పెరిగి పెట్టుబడి భారం అవుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు సిఫార్సు చేసిన మోతాదులోనే యూరియా వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శిరీష, గ్రామ వ్యవసాయ సహాయకులు రామలక్ష్మి, చందన, రైతులు ఉన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల సంబరాలు

విడవలూరు,ఏప్రిల్ 16 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు ఆనందంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి.డి. దీనదయాల్ చేత కేకు కటింగ్ చేయించారు.తదనంతరం విద్యార్థులు ప్రిన్సిపాల్ కి పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. విద్యార్థుల విజయంపై ప్రిన్సిపాల్ హర్షం వ్యక్తం చేస్తూ, ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు.కార్యక్రమం అనంతరం విద్యా ర్థులు ఒకరినొకరు అభినందించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

స్వయం గణన ఎంతో ఉపయోగకరం

కోవూరు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : భారత ప్రభుత్వం చేపట్టే గృహాల జాబితా గృహ జనగణన ప్రక్రియ ముందుగా 15 రోజుల పాటు ప్రత్యేకంగా స్వయం గణన ఇంటి వారే చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని, దీనిని వారు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ స్వయం గణన అనేది సరళమైన, సురక్షితమైన డిజిటల్ సదుపాయం అన్నారు. ముందుగా అధికారిక పోర్టల్‌ను సందర్శించి మొబైల్ నెంబర్‌ను ఉపయోగించి ఓటీపీ ద్వారా లాగిన్ అవ్వాలన్నారు. అనంతరం రాష్ట్ర, జిల్లా స్థానిక వివరాలను ఎంచుకోవాలన్నారు. అనంతరం డిజిటల్ మ్యాప్‌పై మీ ఇంటి స్థానాన్ని గుర్తించి కుటుంబానికి సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో పారదర్శకంగా నమోదు చేయాలన్నారు. పూర్తిగా ఈ గణన అయిన తర్వాత ఒక ఎస్ఈ ఐడీ మీకు వస్తుందన్నారు. దీనిని భద్రంగా దాచుకుని మే 1వ తేది ఎన్యుమరేటర్ మీ ఇంటికి వచ్చినప్పుడు ఆ ఎస్ఈ ఐడీని వారికి అందిస్తే ఆ ఎన్యుమరేటర్ ఆ వివరాలను ధృవీకరిస్తారన్నారు. ఇటువంటి మంచి సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బాల బాలికలకు విద్యే ఉజ్వల భవిష్యత్తు

కావలి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : సమాజంలో బాల బాలికలకు విద్యే ఉజ్వల భవిష్యత్తు అని కావలి మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య పేర్కొన్నారు. స్థానిక వడ్డిపాలెంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ బండి గోవిందయ్య మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు పంపి మంచి విద్యావంతులుగా తీర్దిదిద్ది పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. విద్య ద్వారా పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. పాఠవాల కోఆప్టెడ్ సభ్యులు, లోక్ అదాలత్ సభ్యులు మాలకొండరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సదుపాయాలను బాల బాలికలు వినియోగించుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు. పాఠశాల హెచ్ఎం ఎస్.మహేష్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. పిల్లలకు అంకితభావంతో విద్యాబుద్ధులు అందిస్తున్నామని, పిల్లల భవిష్యత్తు తీర్చి దిద్దుతున్నామని, తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందిరిని అలరించారు. ఈ కార్యక్రమంలో కె.ప్రసన్న, ఐ.శివకుమారి, విద్యార్థుల తల్లిదంరడులు పాల్గొన్నారు.

జంకు ఫుడ్ హానికర అలవాట్లకు దూరంగా ఉండాలి

కలువాయి ఏఫ్రిల్16ప్రభాతవార్త: చిన్నారులను హానికర అలవాట్లకు దూరంగా ఉంచుతు జంకుపుట్ వుంటి నష్టం కలించే ఆహారాలను పిల్లలకు దూరంగా ఉంచాల ంటు సిడిపిఒ సునంద తెలిపారు. 8వ పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మండలం లోని కేశమనేనిపల్లి అంగన్ వాడీ సెంటర్ నందు గురువారం కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు చిన్నారులకు స్క్రీన్ టైం ఇవ్వకుండా నిద్ర సరిగా లేకపోవడం కంటి చూపు మెదడు అభివృద్ధి పై చెడు ప్రభావం పడుతుందని తెలిపారు. ప్రత్యే కంగా ఇంటిలోపల, బయట ఆటలను ప్రోత్సహించడం వల్ల శారీరక నైపుణ్యాలు మెరుగు పడాతని తెలి పారు.ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు,తల్లులు హాజరైయ్యారు.

మంత్రి నారాలోకేష్‌కి టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ ఇవ్వడం అభినందనీయం

సీతారామపురం ఏప్రిల్ 15 ప్రభాతవార్త : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారాలోకేష్‌ని టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్‌గామరో నూతన బాధ్యతలు అప్పగి ంచినందుకు ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అద్యక్షులు నారాచంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలుపుతున్నామని సొసైటీ అద్యక్షులు సోమనబోయిన రాజశేఖర్ గురువారం తెలిపారు. మంత్రి నారాలోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో టిడిపి పార్టీ మరింత పటిష్టంగా తయారు అయి.యువతకుకార్యకర్తలకు మరింత ఉత్సహం బలాన్ని చేకూరుస్తుందని అన్నారు .లోకేష్‌నుపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పట్ల పార్టీ శ్రేణులలో కొత్త ఉత్సాహం నిండిందని అన్నారు. 2029 ఎన్నికలే లక్ష్యంగా విజయసారధిగా లోకేష్‌కి పార్టీ పగ్గాలు అందించారని అన్నారు.

హైస్కూల్ ప్లస్ విద్యార్దినిలకు అభినందనలు

కలువాయి ఏఫ్రిల్ 16 ప్రభాతవార్త : బివిఎన్ఆర్ జడ్‌పిహెచ్ఎస్ ప్లస్ పాఠశాలలో ఇంటర్ మీడియట్‌లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్దినులకు ఎంఇఒ 2 ,ఎస్ జనార్దన్‌రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌డి అబ్బాస్ అలీ గురువారం ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి నందు వెయ్యి మార్కులుగాను 984 మార్కులు సాధించిన పి ఉషారాణి జూనియర్ ఇంటర్ ఎంపిసి నందు 470కి 465 మార్కులు సాధించిన ప్రత్యూషాలను ప్రత్యేకంగా అభినందించి సన్మానం చేశారు. ఈ ఫలితాలలో మండలంలోని మొదటి స్ధానాన్ని హైస్కూల్ ప్లస్ విద్యార్దులు కైవశం చేసుకున్నారని ఉపా ధ్యాయులు తెలిపారు. విద్యార్దులకు కలువాయికి చెందిన వ్యాపారవేత్తలు నటకుల హరికృష్ణా 3 వేలు, నటకల కిషోర్ 2 వేల రూపాయాలు విద్యార్దులకు ప్రోత్సహ బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు డి కృష్ణయ్య, సిహెచ్ మల్లికార్జునరెడ్డి,ఎంఇ . ప్రసాద్‌రావు, వి.కృష్ణయ్య,జి పెంచల పుల్లయ్య, బి.శ్రీనివాసులు సిఆర్‌పి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన నెల్లూరు ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు

ముత్తుకూరు, ఏఫ్రిల్ 16, ప్రభాతవార్త : మండలంలోని పిడతా పోలూరు, నెల్లూరు ఎస్ఆర్ కళాశాల విద్యార్థులు బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో తమ సత్తా చాటారు.ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో పలుకూరి వాణి (466) అంబటి సాయి స్ఫూర్తి (465), మల్లు కళ్యాణి (465), వై. వర్షిత రెడ్డి (465),50 మంది విద్యార్థులు 460కి పైగా మార్కులు సాధించారు. అలాగే బైపిసి విభాగంలో వి. తనుజ (449),ఎం. ప్రణతి(449) మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో కొప్పల మిథిల్ (990), ఎం. వంశవర్ధన్ రెడ్డి (989),బి.సౌమ్య (989),30 మంది విద్యార్థులు 980కి పైగా మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో ఎస్‌కె సుభాని (983), ఎస్‌కె తరణం నిగర్ (979),పలువురు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధి ంచారు. ఎస్ఆర్ విద్యా సంస్థల ఛైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, సిఈఓ సురేందర్ రెడ్డి, జిఎం రాజేంద్ర ప్రసాద్, డిజిఎం గోవర్ధన్ రెడ్డి, జడ్ ఐ కె. శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్స్, అధ్యాపలకులు ప్రత్యేకంగా అభినందించారు.

తమ్ముడిని చంపిన అన్న అరెస్ట్

నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: పాత కక్షలు మరియు సౌండ్ సిస్టమ్ విషయంలో తలెత్తిన వివాదం కారణంగా తమ్ముడిని పాశవికగా హత్య చేసిన అన్నను, అతని అనుచరుడిని దర్గామిట్ట పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం నెల్లూరు నగరంలోని ప్రగతి నగర్‌కు చెందిన సయ్యద్ రఫీ (27), తన అన్న షేక్ ఖలీల్‌తో పాత తగాదాలు కలిగి ఉన్నాడు. ఈ క్రమంలో ఈ నెల 12వ తేదీన ఖలీల్ కుమారుడి ఫంక్షన్‌లో ఏర్పాటు చేసిన సౌండ్ సిస్టమ్‌ను రఫీ తన్నడంతో గొడవ మరింత పెరిగింది. దీంతో ఆగ్రహించిన ఖలీల్, సౌండ్ సిస్టం యజమాని పెద్దిరెడ్డి రాజేష్ రెడ్డితో కలిసి రఫీ ఇంటి వద్దకు వెళ్లి గొడవకు దిగి, అతడిని బలవంతంగా రోడ్డుపైకి లాగారు. రాజేష్ రెడ్డి కర్రతో రఫీ తలపై కొట్టి గాయపరచగా, ఖలీల్ కత్తితో చాతి, కడుపు భాగాల్లో విచక్షణారహితంగా పొడవడంతో రఫీ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తల్లి కుర్షీద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన దర్గామిట్ట పోలీసులు దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు, ఏఎస్పీ దీక్ష పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ బి. కళ్యాణరాజు తన బృందంతో కలిసి గురువారం నెల్లూరు రైల్వే స్టేషన్ సమీపంలో నిందితులిద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

ఏకాంతసేవతో ముగిసిన బ్రహోత్సవాలు

సంగం ఏఫ్రిల్ 16 ప్రభాతవార్త : మండలకేంద్రమైన సంగంలోని శ్రీ కామాక్షిదేవి సమేత సంగమేశ్వర సన్నిధిలోస్వామి వారికి ఏకాంతసేవ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. ఈకార్యక్రమానికి ఆర్యవైశ్యులు ఉభయ కర్తలుగా వ్యహరించారు. స్వామివారిని ఏకాంత సేవలో చూసి తరించారు.

బాలికోన్నత పాఠశాలను తల్లిదండ్రులు పరిశీలించాలి

కోవూరు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం అందించే స్కాలర్‌షిప్ పథకంలో భాగంగా నిర్వహించే ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో కోవూరు నియోజకవర్గ స్థాయిలో అత్యధికంగా 7 ఉపకార వేతనాలు తమ పాఠశాల విద్యార్థినులు సాధించి తమ పాఠశాలకు మరింత పేరు తెచ్చా రని ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి అన్నారు. ఈ మేరకు బుధవారం పాఠశాల సమావేశ మందిరంలో విద్యార్థులు, ఉపాధ్యాయుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి కేంద్ర ప్రభుత్వం అందించే ఈ స్కాలర్‌షిప్ పథకానికి అత్యధికంగా 7 మంది విద్యార్థులను ఎంపిక చేసేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఇందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. తమ పాఠశాలలో విద్యార్థినులకు అవసరమైన వసతులు పూర్తిస్థాయిలో ఉన్నాయని, నాణ్యమైన భోజనంతో పాటు ప్రభుత్వం అందించే కిట్లు కూడా పాఠశాల విద్యాసంవత్సరంలో విద్యార్థినులకు అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తమ పాఠశాలపై ప్రత్యేకమైన అభిమానంతో 8,9 తరగతులు చదివే విద్యార్థులకు పెద్ద మనస్సుతో సైకిళ్లు కూడా ఉచితంగా పంపిణీ చేశారన్నారు. ఇటువంటి మంచి వసతులు తమ ప్రాంగణంలో ఉన్నాయని, దీంతో పాటు క్రీడాకారులను తీర్చిదిద్దే క్రీడా ప్రాంగణాలు కూడా ఇందులో ఉన్నాయని, తల్లి దండ్రులు ఒకసారి తమ పాఠశాలను పరిశీలించి తమ బిడ్డలను పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎంఎంఎస్‌లో 7 మంది విద్యార్థులు ఎంపిక అయ్యేందుకు సహకరించిన ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయిని ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు అందజేయగా.. 7 మంది విద్యార్థులకు పెద్ది ప్రభావతి చారిటబుల్ ట్రస్టు ద్వారా నిర్వాహకులు మారుతీ నాగార్జున-సత్యవతి దంపతులు వాచ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

దివ్యాంగుడికి డామియన్ ఫౌండేషన్ చేయూత

నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : ఆర్థిక వెసులుబాటు కలిగిన సంస్థలు, ప్రజలు, దివ్యాంగులకు సాయం అందించేందుకు ముందుకు రావాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి సుజాత పిలుపునిచ్చారు. గురువారం నెల్లూరులోని ప్రగతి నగర్ పరిధిలో ఉన్న ఏ ఆసరాలేని దివ్యాంగుడు షేక్ బాబుకు డామియన్ ఫౌండేషన్ ముందుకొచ్చి సాయం అందించి ఓ తోపుడు బండిని 50 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. షేక్ బాబుకు అందించిన తోపుడు బండిని వి.సుజాత రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి మాట్లాడారు. సాటి మనిషికి సాయం అందించే ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రేరణతో మరింతమంది ఏ ఆసరా లేని దివ్యాంగులకు సాయం చేసేందుకు ముందుకు రావాలని ఆకాంక్షించారు. దివ్యాంగుడికి తోపుడు బండిని, ఆర్థిక సాయాన్ని అందించిన డ్యామియన్ ఫౌండేషన్ నిర్వాహకులను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎల్ఏటివో ఎస్‌కే ఖాదర్ వలి, డీఎన్ఎంఓ డాక్టర్ రమేష్, డామియన్ ఫౌండేషన్ సెక్రటరీ శివకుమార్, డీపీఎంఓ సుబ్బయ్య, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇమ్రాన్, కమ్యూనిటీ ఆర్గనైజర్ కొండాపురం వెంకటేశ్వర్లు, ఫిజియోథెరపీ వైద్యులు పీటర్, యోబు తదితరులు పాల్గొన్నారు.

మహిళాసాధికారతకు నిలువెత్తు నిదర్శనం జగనన్న ప్రభుత్వం

- రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు, కార్పొరేటర్ మొయిళ్ల గౌరి సురేష్‌రెడ్డి

నెల్లూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త-వైద్యం : దశాబ్దాలుగా చట్ట సభల్లో ప్రజల గొంతుకై తమ వాణి వినిపించాలని ఆశగా ఎదురుచూస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో తుదిరూపం దాల్చింది. చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించడానికి ప్రధాని మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అడుగులు వేయటం, ఈ బిల్లుకు వైఎస్సార్‌సీపీ సంపూర్ణ మద్దతు తెలపడం సంతోషకరం అభినందనీయం. మహిళా సాధికారిత విషయంలో ఆకాశంలో సగం అవకాశాల్లో సగం అని ఉపన్యాసాలకే పరిమితమైన ఎన్నో ప్రభుత్వావాసాలను పార్టీలను చూశాం. మహిళా సాధికారితకు నిలువెత్తు నిదర్శనంగా జగనన్న ప్రభుత్వం నిలిచింది. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించి అంతకు మించి పదవులు ఇచ్చిన ఘనత జగనన్నదే. నామినేటెడ్ పదవుల్లో, నామినేటెడ్ పనుల్లో 50శాతం మహిళలకు అవకాశం కల్పిస్తూ ఏకంగా అసెంబ్లీలో చట్టాన్ని చేసిన ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం. మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనం జగనన్న ప్రభుత్వం. క్యాబినేట్‌లో నలుగురు మహిళలకు చోటు హోమ్ మినిస్టర్ తొలిసారిగా అణగారిన వర్గానికి చెందిన మమిలలకు అవకాశం ఇచ్చిన ఘనత కూడా జగనన్నదే. దేశ చరిత్రలోనే ఎవరు చేయని విధంగా జగనన్న ఆడపడుచుల బ్రతుకుల్లో వెలుగులు నింపి పథకాలను అమలు చేసి సంక్షేమ పథకాల్లో అగ్రతాంబులం ఇచ్చిన జగనన్న. తొడబుట్టి వారే పట్టించుకోని ఈ కాలంలో నా..నా..నా.. అంటూ రాష్ట్రంలోని ఆడపడుచులకు అన్నగా, అండగా నిలిచాడు 31లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత జగనన్నది. ఆర్థికంగా, రాజకీయంగానే కాదు మహిళా రక్షణకు దిశాచట్టాన్ని తెచ్చిన జగనన్న. అదీ జగనన్నకు మహిళల పట్ల ఉన్న గౌరవం, అన్ని రంగాల్లో సాధికారిత సాధించాలన్న దిశలో జగనన్న చిత్తశుద్ధితో పని చేసిన తీరుకు నిదర్శనం.

అనధికార లేఔట్లను క్రమబద్ధీకరించుకోండి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

గూడూరు, ఏఫ్రిల్ 16, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అనధికార లేఔట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డెవలప్మెంట్ విభాగము జీవో నెంబర్ 134 ప్రకారం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు సూచించారు. గూడూరు రెండు పట్టణంలోని ఎగువ వీరారెడ్డిపల్లి రెవెన్యూ పరిధి సర్వే నంబర్ 1810 ఏ,బీ,సీ 1811ఏ, బి1, బి2, బి3సి 18121, 1ఏ విస్తీర్ణంలో ఏ.5.14 సెంట్లలో అనధికారికంగా వేసిన లేఔట్‌ను ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 134 ప్రకారం క్రమబద్ధీకరించుకున్నారని కమిషన్ తెలిపారు. గూడూరు పట్ల పరిధిలోని ప్రజలు 30.06.2025 వరకు వేసిన అనధికార లేఅవుట్లు ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం క్రమబద్ధీకరించుకోవాలని ఆయన తెలిపారు.

పిల్లల్లో ఉండే విజ్ఞానాన్ని పెంపొందించేందుకే కౌన్ బనేగా ఛాంపియన్ కార్యక్రమం

గూడూరు, ఏఫ్రిల్ 16, ప్రభాతవార్త : రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా గూడూరు విద్యాశాఖ అధికారులు పిల్లల్లో ఉండే విజ్ఞానాన్ని పెంపొం దించేందుకు కౌన్ బనేగా ఛాంపియన్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, పిల్లలు ఓటమిని ఛాలెంజ్‌గా తీసుకొని మరల గెలుపొందేందుకు కష్టపడాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణ సమీపంలోని చవటపాలెం ప్రభుత్వ పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో కౌన్ బనేగా ఛాంపియన్ క్విజ్ పోటీల మెగా ఫైనల్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. పోటీల్లో పాల్గొని పలు ప్రశ్నలకు సమాధానాలు తెలియజేసి ఎమ్మెల్యే అందరిని ఉత్సాహపరిచారు విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను ఎమ్మెల్యే అందజేశారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా గూడూరు విద్యాశాఖ అధికారులు మండల స్థాయిలో కౌన్ బనేగా ఛాంపియన్ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులతో నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. దీనివల్ల పిల్లల్లో ఉండే విజ్ఞానం పెరుగుతుందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో చెప్పిన విధంగా గెలిచిన వెంటనే టీచర్ పోస్టులు భర్తీ చేశారని గుర్తు చేశారు. ఇటువంటి కార్యక్రమాలను విద్యార్థుల ఉపయోగించుకొని తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో సంపత్ కుమార్, ఎంఈఓ కాంచన, దశరథ రామిరెడ్డి, పవన్ కుమార్ పెంచలయ్య, సురేంద్ర, నాగరాజు, చెంచురామయ్య, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

గాంధీ నగర్ దండూరా కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్

గూడూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : గూడూరు టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీ నగర్, దండూరా కాలనీలో గురువారం తెల్లవారు జామున పోలీస్ పర్యవేక్షణలో కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 60 ఇళ్లను తనిఖీ చేయగా, సరైన పత్రాలు లేని 10 ద్విచక్ర వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే ప్రజలతో అవగాహన సమావేశం నిర్వహించి గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, అత్యవసర సేవల కోసం 112 నంబర్ వినియోగం, రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై జాగ్రత్తలు, దొంగతనాల నివారణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గూడూరు టు టౌన్, వన్ టౌన్, రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంగం ఇంచార్జి తహసిల్దారుగా అంబటి వెంకటేశ్వర్లు

సంగం ఏప్రిల్ 16 ప్రభాతవార్త : సంగం తహసిల్దారుగా బాద్యతలు నిర్వహిస్తు పదోన్నతిపై సోమ్లానాయక్ గురువారం రిలీవ్ అయ్యారు.ఆయన స్థానంలో బుచ్చిరెడ్డిపాళెం తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు ఇంచార్జి తహసిల్దారుగా బాద్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది ఆయనకు శాలువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ప్రతి బిడ్డకు పోషకాహారం చాలా కీలకం

బుచ్చి ఏప్రిల్ 16 ప్రభాతవార్త : ప్రతి బిడ్డకు పోషకాహారం చాలా కీలకమని సూపర్‌వైజర్ ఎస్.నిర్మల సూచించారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కాళయకాగోల్లు గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణపక్వాడ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతు ప్రతి బిడ్డకు పోషకాహారం చాలీ కీలకమని చెప్పారు. గర్భవతులు,బాలింతలు రసాయానాలు లేని ఆహారం తీసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని అన్నారు. కురుకురేలు, లేసులు,కూలిండ్రిక్స్ పిల్లలకు అలవాటు చేయకూడదని అవి అనారోగ్యానికి హేతువు అని చెప్పారు. సహజసిద్ధమైన అహారం తినిపించాలని తద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు జె.కమలమ్మ, ఎస్‌కె మైమూన్, కె.పావనీ, ఎన్ స్నేహలత, ఆయాలు పాల్గోన్నారు.

జనగణనలో వివరాలు నమోదు చేసుకున్న ఎమ్మెల్యే

గూడూరు, ఏఫ్రిల్ 16, ప్రభాతవార్త : జనగణనలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వయం గణన ప్రక్రియలో గూడూరు శాసనసభ్యులు సునీల్ కుమార్ పాల్గొన్నారు. గురువారం ఉదయం తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా తన కుటుంబ వివరాలను నమోదు చేసుకుని స్వయం గణనను పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశాభివృద్ధికి భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు జనగణన అత్యంత కీలకమని పేర్కొన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రభుత్వం కల్పించిన ఈ స్వయం గణన విధానాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులువ్యాపారవేత్తలు, ఉద్యోగులు, క్రీడాకారులు యువత సామాన్య ప్రజలు అందరూ బాధ్యతగా ఈ పోర్టల్‌లో తమ వివరాలను అప్‌డేట్ చేయాలని, తద్వారా ప్రభుత్వానికి ఖచ్చితమైన గణాంకాలు అందుతాయని ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మున్సిపల్ కమిషనర్ (చార్జ్ ఆఫీసర్), సంబంధిత సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య

నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : నెల్లూరు పట్టణంలోని టిడ్కో గృహ సముదాయం లో నివాసం ఉంటున్న తంబి శివ (29) అనే యువకుడు గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శివ సెంటరింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ కలహాల కారణంగా, ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ హుక్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఈ విషయమై మృతుడి తండ్రి తంబి పెంచలయ్య ఫిర్యాదు చేయగా నవాబుపేట కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డన్ సెర్చ్

నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: నెల్లూరు నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కుసుమ దళితవాడలో పోలీసులు గురువారం ఉదయం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. నెల్లూరు టౌన్ ఎస్డిపిఓ దీక్ష ఆధ్వర్యంలో, నవాబుపేట సీఐ వేణుగోపాల్ రెడ్డి నేతృత్వంలో పోలీసు అధికారులతో కలిసి సుమారు 70 మంది సిబ్బంది పాల్గొని కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 400 ఇళ్లను తనిఖీ చేయగా, సరైన పత్రాలు లేని 23 మోటార్ వాహనాలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా, పాత కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న పది మంది రౌడీ షీటర్లు, పది మంది అనుమానితులను గుర్తించి వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి భవిష్యత్తులో నేరాలకు పాల్పడవద్దని హెచ్చరించి పంపించారు.

వివాహేతర సంబంధం నేపథ్యంలో హత్యాయత్నం

నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: నగరంలోని హర్నాథపురం ప్రాంతంలో గురువారం పట్టపగలే దారుణం చోటుచేసుకుంది. తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడన్న కక్షతో ఒక వ్యక్తి, తన భార్యతో పాటు ఆమె ప్రియుడిపై ఆటోతో ఢీకొట్టి, కత్తితో దాడి చేసిన ఘటన కలకలం రేపింది. బాలాజీ నగర్ సిఐ సాంబశివరావు అందించిన వివరాల ప్రకారం.. చింతారెడ్డిపాళేనికి చెందిన ఆటో డ్రైవర్ ఎన్. క్రాంతి బాబుకు, అన్నపూర్ణతో 15 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. అయితే అదే ప్రాంతానికి చెందిన కలపాటి ఆనంద్ కుమార్‌తో అన్నపూర్ణకు గత కొంతకాలంగా వివాహేతర సంబంధం ఉంది. ఈ విషయం మూడు నెలల క్రితమే క్రాంతి బాబుకు తెలియడంతో ఇంట్లో గొడవలు జరిగాయి, అప్పటి నుండి భార్యాభర్తలు విడిగా ఉంటున్నారు. అయినప్పటికీ అన్నపూర్ణ, ఆనంద్ కుమార్‌ల మధ్య సంబంధం కొనసాగుతుండటంతో క్రాంతి బాబు వారిపై కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం సమయంలో ఆనంద్ కుమార్, అన్నపూర్ణ కలిసి బైక్‌పై నెల్లూరు నుంచి చింతారెడ్డిపాళెం వెళ్తుండగా, హర్నాథపురం సమీపంలో ముత్తుకూరు రోడ్డుపై క్రాంతి బాబు తన ఆటోతో వారిని బలంగా ఢీకొట్టాడు. బైక్ పై నుంచి వారు కింద పడగానే, క్రాంతి బాబు తన వెంట తెచ్చుకున్న కత్తితో ఆనంద్ కుమార్ తలపై విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. స్థానికులు కేకలు వేయడంతో నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. సమాచారం అందుకున్న బాలాజీ నగర్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నారాయణ ఆసుపత్రికి తరలించారు. ఆనంద్ కుమార్ తలపై లోతైన గాయమైందని, అన్నపూర్ణకు అంతర్గత గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం వీరిద్దరి పరిస్థితి నిలకడగా ఉందని, నిందితుడు క్రాంతి బాబు కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు సిఐ సాంబశివరావు వెల్లడించారు.

సంఘ బంధంతో ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు

ఎస్ఎల్‌పీపై సిఆర్‌పీలకు శిక్షణా కార్యక్రమం

తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: మండలంలోని సంఘ బంధం ఆధ్వర్యంలో గురువారం ఎస్ఎల్‌పీ (సూక్ష్మ జీవన ప్రణాళిక)పై ఏవో, ఏఈ, ఈనారి సిఆర్‌పీలకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సంబంధించి అధికారులు, బ్యాంకు ప్రతినిధులు పాల్గొని వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏటీఎం విజయలక్ష్మి మాట్లాడుతూ సంఘ బంధాల సభ్యులు తమ కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఒక నిర్దిష్ట ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. అలాంటి ప్రణాళిక ఆధారంగా బ్యాంకుల నుంచి సులభంగా ఆర్థిక సాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇంకా ఆమె మాట్లాడుతూ ఈ అంశంపై ప్రతి క్లస్టర్‌లో సిఆర్‌పీల ద్వారా సభ్యులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఏప్రిల్ 18 నుంచి ఈ ప్రక్రియకు సంబంధించి లైవ్ యాప్ ప్రారంభం కానుందని వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్, సిండికేట్ బ్యాంక్, స్త్రీనిధి బ్యాంక్ అధికారులు, ఈనారి సిఆర్‌పీలు పాల్గొన్నారు.

సర్వాయపాలెం పాఠశాలలో మనబడి జ్ఞానబాట ర్యాలీ

కావలి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : మండలంలోని సర్వాయపాలెం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలో హెచ్ఎం తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం ప్రారంభమయ్యే విద్యాసంవత్సరానికి గానూ నూతన విద్యార్థుల చేరికలను ప్రోత్సహిస్తూ గ్రామంలోని పాఠశాలలకు. ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి, ప్రతి బిడ్డను బడిలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలోని నిపుణులైన ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని మనబడి జ్ఞాన బాట ర్యాలీని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వారత్సవాల సందర్భంగా తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలు పునాదిని, మా పాఠశాలల్లో అత్యాధునిక వసతులు, నాణ్యమైన బోధన అందుబాటులో ఉన్నాయని ప్రస్తుత విద్యా సంవత్సరానికి గానూ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పిల్లలను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటి వైస్ ఛైర్మెన్ సంపూర్ణమ్మ, ఉపాధ్యాయులు సిహెచ్ చెంచయ్య, పి.సువర్ణలక్ష్మి, పి.శివరామయ్య, విజయలక్ష్మి, ఎం.అరుణకుమారి, పి.పిరోజ్‌ఖాన్, జి.అనిత, కెవి.రత్నం, డి.సుబ్బారావు, సిహెచ్ అన్నపూర్ణ, కె.మాదవి, బోదనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతును సంకెళ్ళతో ఆపలేరు

మర్రిపాడు, ఏప్రిల్16,ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వంలో అవినీతి, అభివృద్ధిపై ఎవరు ప్రశ్నించినా వారిని అక్రమంగా అరెస్ట్ చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ప్రశ్నించే గొంతునఢ సంకెళ్ళతో ఆపలేరని అవినీతి , అక్రమాలపై ప్రశ్నిస్తూనే ఉంటారని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి స్పష్టం చేశారు. మర్రిపాడు మండలం పల్లవోలు పంచాయతీ తిక్కవంలో వైఎస్ఆర్‌సిపి మండల యువత అధ్యక్షుడు చంద్రా నారాయణస్వామి, విద్యార్థి విభాగ అధ్యక్షుడు గంగినేని విజయ్‌కుమార్‌లు ఇటీవల అరెస్ట్ అయి జైలు నుండి బెయిల్ పై రావడంతో వారిని విక్రమ్‌రెడ్డి కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలు కావడం లేదని మంత్రి నారా లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతుందన్నారు. నారాయణస్వామి కూటమి ప్రభుత్వ అవినీతి , అక్రమాలపై మీడియా, సోషల్‌మీడియా ద్వారా ప్రశ్నిస్తూనే ఉంటారని, దీన్ని మనసులో పెట్టుకొని రాజకీయ, అధికార యంత్రాంగం అంతా కలసి అతనిపై కక్షకట్టి మరీ జైలుకు పంపారన్నారు. దీన్ని బట్టి చూస్తే ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. వైఎస్ఆర్‌సిపి సోషల్ మీడియా ప్రతినిధి శ్రీహరి అక్రమ అరెస్ట్‌ను ఆయన తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. తమను ప్రశ్నిస్తే జవాబు ఇలాగే చెబుతామన్నట్లుగా పాలకుల తీరు ఉందన్నారు. రాజధాని అమరావతి విషయంలో రెండు లక్షల కోట్ల తో అభివృద్ధి చేయాలంటే భారమంతా ప్రజలమీదే పడుతుందనే ఉద్దేశంతో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇప్పటికే అభివృద్ధి చెందిన మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు నగరాలను కలిపి తక్కువ ఖర్చుతో బృహత్తర ప్రణాళికతో రాజధాని ఏర్పాటు చేసుకోవచ్చని మిగిలిన డబ్బుతో రాష్ట్రమంతా అభివృద్ధివైపు నడపవచ్చని తెలిపారన్నారు. ప్రస్తుతం ఇలాగే కొనసాగితే మూడు సంవత్సరాల్లో 14లక్షల కోట్లు ప్రజలపై భారం పడుతుందని, అభివృద్ధి ఆగిపోతుందని, గ్రామాల్లో ప్రజలు కొట్టుకునే పరిస్థితి ఏర్పడుతుందని, రాష్ట్రం ఆర్థికంగా మరింత అప్పుల ఊబిలో కూరుకుపోతే భవిష్యత్తు తరాలకు మనమిచ్చేందుకు ఏమీ మిగలదని, కూటమి ప్రభుత్వం ఆదిశగా ఆలోచన చేయాలని, రాష్ట్రాభివృద్ధికోసం చేస్తున్న ప్రతిపిదనలు స్వీకరించి రాష్ట్రాన్ని ఆర్థికంగా బెబ్బతినకుండా చూడాలని కోరుతున్నామని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము -కోట
శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఆర్.ఓ.సి.నెం.04/2026 తేది: 13.04.2026

టెండర్ ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కోట మండలం, కోట గ్రామ పంచాయితీకి చెందిన ఈ క్రింది షెడ్యూల్‌లో 20.04.2026 కోట గ్రామ పంచాయితీ కార్యాలయము నందు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు టెండరు జరుపబడును. టెండరులో పాల్గొనువారు ధరావత్తును చెల్లించవలెను. టెండర్లు జరుగునాడు ప్రభుత్వం వారు సెలవు దినముగా ప్రకటించిన యెడల తదుపరి కార్యాలయము పని చేయు రోజున టెండర్లు నిర్వహించబడును.

షెడ్యూలు

వ.నెం.	టెండర్ వివరములు	ధరావత్తు
1	కోట గ్రామం పంచాయతీలో పారిశుధ్య సేవలు నిర్వహణ 23 మందిని, మంచి నీటి సరఫరా కొరకు 3 ట్రాక్టరు డ్రైవరు, వ్యాను డ్రైవరు 2 మొత్తం 27 మందిని తే 01.04.2026 నుండి 31.03.2027 వరకు ఒక సం॥ కాలం సరఫరా కొరకు	రూ.500
2	2026-27 సం॥నకు PWS స్కీము విడి భాగాములు సరఫరా చేయుట (01.04.2026 to 01.03.2027)	రూ.500
3	2026-27 సం॥నకు PWSS మోటార్లు రిపేర్లు మరియు రీవైన్డింగ్ చేయుట (01.04.2026 to 01.03.2027)	రూ.200
4	2026-27 సం॥నకు PWSS లీకులు రిపేర్లు చేయుట (01.04.2026 to 01.03.2027)	రూ.200
5	2026-27 సం॥నకు స్టేషనరీ సరఫరా (01.04.2026 to 01.03.2027)	రూ.200
6	2026-27 సం॥నకు పారిశుధ్య నిర్వహణ సామాన్లు సఫరా (01.04.2026 to 01.03.2027)	రూ.200
6	2026-27 సం॥నకు కరెంటు సమాన్లు సరఫరా (01.04.2026 to 01.03.2027)	రూ.200

గమనిక: సీల్డు టెండర్లు రద్దు చేయుటకు పంచాయతీ కార్యదర్శికి అధికారం కలదు.

సం/- పంచాయతీ కార్యదర్శి, కోట గ్రామ పంచాయతి, కోట మండలం

పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి

ఆత్మకూరు,ఏప్రిల్16,ప్రభాతవార్త: ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఇటీవల కుటుంబ సభ్యులను కోల్పోయిన పలువురిని గురువారం పరామర్శించారు. మర్రిపాడు మండలం ఉమ్మాయపల్లికి చెందిన పుచ్చకట్ల సుధాకర్ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సుధాకర్ అవయవదానం చేసి నలుగురికి ప్రాణదాతగా నిలిచిన విషయం తెలుసుకొని వారి కుటుం బసభ్యులను అభినందించారు. ఆయన వెంట మండల నాయకులు పాల్గొన్నారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపల్లిలో పట్టణ వైసిపి ఉపాధ్యక్షుడు ఆండ్రా సుబ్బారెడ్డి సోదరుడు ఆండ్రా మహేష్‌కుమార్ మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. 10వ వార్డులో వైసిపి టీచర్స్ యూనియన్ నాయకులు తుమ్మల గంగాధర్‌రెడ్డి తల్లి గంగమ్మ ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికిగల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నూతన తహసిల్దార్ గా వీరవసంతరావు

అనంతసాగరం, ఏప్రిల్16,ప్రభాతవార్త: అనంతసాగరం మండల తహసిల్దార్‌గా వీర వసంతరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆర్ఐ రవికుమార్, కార్యాలయ సిబ్బంది తహిసల్దార్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. వీరవసంతరావు గతంలో సాగరం తహసిల్దార్‌గా విధులు నిర్వహించారు.

పల్లెపోరుకు తొలి అడుగు

కోట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : ఈ నెల 2వ తేదీలో గ్రామ పంచాయతీ పాలకవర్గాల గడువు పూర్తి కావడంతో ప్రత్యేక అధికారుల పాలన నడుస్తోంది. పల్లెపోరుకు సన్నద్ధతలో భాగంగా ఇప్పటికే భారత ఎన్నికల సంఘం ఓటరు జాబితాలను సిద్ధం చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లు, డిపిఓలకు ఆదేశాలు జారీ చేసింది. ఎస్ఇసి ఆదేశాల మేరకు ఓటరు జాబితాను కోట మండలంలోని అన్ని పంచాయతీల్లో ప్రచురించారు. పల్లెపోరు నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి ఆదేశాలు అందడంతో జిల్లా పంచాయతీ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. 2026 జనవరి 1వ తేదీ నాటికి సిద్ధం చేసిన అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితా ఆధారంగా గ్రామ కార్యదర్శులకు అందజేశారు. కోట మండలంలో 42 వేల 343 మంది ఓటర్లు ఉన్నట్లు ఎంపిడిఓ దిలీప్‌కుమార్ చెప్పారు.

జరుగుమల్లిలో గ్రామసభ

కోట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : కోట మండలం జరుగుమల్లి గ్రామంలో గురువారం స్పెషలాఫీసర్ శిరీష అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలో ప్రధానంగా డ్రైనేజి వ్యవస్థ లేకపోవడంతో ఇళ్ల ముందే గుంతలు ఏర్పాటు చేసుకుని ఆ గుంతల్లోనే మురికినీటిని ఎత్తిపోసుకుంటున్నామని తెలిపారు. అలాగే గ్రామానికి శ్మశానం లేదని, ఎవరైనా చనిపోతే చల్లాకాలువలోకి తీసుకెళ్లి దహనక్రియలు చేయాల్సి వస్తుందని తెలిపారు. అయితే గ్రామంలో తాగునీరు, విద్యుత్ సౌకర్యం, రోడ్లు సక్రమంగా ఉన్నాయని చెప్పారు. గ్రామంలోని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళామని ప్రత్యేకాధికారి శిరీష చెప్పారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

కోట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : కోట మండలం విద్యానగర్‌లోని దువ్వూరు రఘురామిరెడ్డి అపార్ట్‌మెంట్‌లో గురువారం అగ్నిమాపక శాఖ సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అగ్నిమాపక శాఖ అధికారి కె.శ్రీనివాసులు తెలిపారు. అపార్ట్‌మెంట్లలో వంట చేసే సమయంలో గ్యాస్ లీకైతే మంటలను ఎలా అదుపు చేయాలనే అంశంపై మహిళలకు అవగాహన కల్పించారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ జరిగినప్పుడు, అనుకోకుండా అపార్ట్‌మెంట్‌లో మంటలు చెలరేగితే ఎలా ముందస్తు చర్యలు చేపట్టాలనే అంశాలపై వివరించారు.

టీడీపీ నాయకులను కలిసిన రాష్ట్ర కార్యదర్శి తడకపల్లి సుధ

నెల్లూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త–వైద్యం : టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన తడకపల్లి సుధ శాసనమండలి సభ్యులు, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు బీద రవిచంద్ర, ఏపీ వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు రాష్ట్ర కమిటీలో స్థానం దక్కెందుకు సహకరించినందుకు నేతలకు ధన్యవాదాలు తెలిపారు.

పెంకుల ఫ్యాక్టరీ గిరిజన కాలనీలో కార్డెన్ సర్చ్

కావలి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :కావలి పట్టణంలోని పెంకుల ప్యాక్టరీ గిరిజన కాలనీ నందు కావలి డిఎస్‌పి వాక వెంకటరమణ కుమార్ ఆధ్వర్యంలో గురువారం కార్డెన్ సర్చ్ నిర్వహించడం జరిగింది. అధికంగా గిరిజనులు, కార్మికులు నివసించే ఈ ప్రాంతంలో వాహన పత్రాలను పరిశీలించి రిజిస్ట్రేషన్, భీమా, ఆర్సి పత్రాలు లేని కారణంగా 38బైకులను, ఒక ఆటోను సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్‌పి వెంకటరమణ మాట్లాడుతూ అనుమానస్పద వ్యక్తులు కార్యకలాపాలు సాగిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ ప్రాంతంలో శాంతిభద్రల పరిరక్షణకు కార్డెన్ సెర్చ్ పెట్రోలింగ్‌లు చేపట్టడం జరిగిందన్నారు. ఇటీవల కొన్ని ఘటనల వల్ల పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజల సహకారంతోనే శాంతి భద్రతలు నిలుస్తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో రెండవ పట్టణ ఇన్స్‌పెక్టర్ జి.రాజేశ్వరరావు, ఎస్ఐ సుమన్, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణకు మాక్‌డ్రిల్



కావలి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజు గురువారం కావలి పుల్లారెడ్డి నగర్‌లో సాయిదేవి క్లాసిస్ రెసిడెన్షియల్ అపార్టుమెంట్‌లో కావలి కేంద్ర అగ్నిమాపక అధికారి పి.శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో అగ్నిప్రమాదాలను ఎలా నివారించాలో మాక్ డ్రిల్ చేసి చూపడం జరిగింది. గ్యాస్, విద్యుత్ వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. అగ్నిప్రమాదాలు సంబవించినపుడు 101, 112, 08526-243101, 9963734286నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందజేత

వింజమూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : వింజమూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 5వ తరగతి విద్యార్థులకు ఇటీవల జరిగిన ప్రతిభా పరీక్ష ఫలితాలలో విజేతలైన విద్యార్థులకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం మందిరంలో జరిగిన కార్యక్రమంలో బహుమతులు అందజేశారు. వింజమూరు బీసీ పాఠశాల విద్యార్థి మన్విత్ సాయి ప్రథమ స్థానం పొందారు. అలాగే వింజమూరు మెయిన్ పాఠశాలకు చెందిన శౌర్య ఆంజనేయ ద్వితీయ స్థానం వింజమూరు బీసీ పాఠశాలకు చెందిన భావనలత తృతీయస్థానం, ఊటుకూరు జీసీ పాఠశాలకు చెందిన దుర్గా ప్రవీణ్ చతుర్థ స్థానాన్ని వింజమూరు బీసీ కాలనీ చెందిన జోనమ్ మానస, విగ్నేష్ ఐదవ, ఆరవ, ఏడవ, ఊటుకూరు మెయిన్‌కు చెందిన పవన్ ముకుంద ఎనిమిదో స్థానం, చరణ్ తేజ్ 9వ స్థానం, మహివర్షిని పది స్థానాలను పొందారని ఎంఈఓ పి.రమేష్ తెలిపారు. ఆ విద్యార్థులకు వారి విజేత స్థానాన్ని అనుసరించి బహుమతులను అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి, ఎంఈఓ సీహెచ్ మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయునీలు విద్యార్థులు ఉన్నారు.

ఎమ్మెల్యే సునిల్‌కుమార్‌కు అభినందనలు వెల్లువ

కోట,ఏప్రిల్ 16 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గూడూరు శాసన సభ్యులు డాక్టర్,పాశిం సునీల్ కుమార్ నియామించడంతో ఆయనకు నియోజకవర్గంలోని తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గూడూరుకు ఆయన నివాసంకు వేళ్లి పూలమాలు బోకేలతో ఆయనను అభినందిస్తున్నారు. ఆమేరకు గురువారం కోటకు చెందిన తెలుగుదేశం పార్టీ జిల్లా మైనార్టీసెల్ అధ్యక్షులు షెక్.జలీల్ ఆహ్మద్, నెల్లూరుమోహన్‌రెడ్డి, కోకర్లమధుయాదవ్‌లు ఎమ్మెల్యే సునిల్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. భవిష్యత్‌లో మరెన్నో పదవులను పోందలాని వారు ఆంకాక్షించారు.

అన్నవరంలో దొంగతన మంటు ప్రచారం

జలదంకి,ఏప్రేల్16,ప్రభాతవార్త:జలదంకి మండలం అన్నవరంలో గురువారం బారి చోరి అంటు ప్రచారం సాగి అందరిని ఉలిక్కిపడేలా చేసింది.సోషల్ మీడియ వేదికగ తెగ చక్కర్లు కొట్టిన ఉదంతం పోలీసుల రంగ ప్రవేశంతో ఇంటి యజమాని తొందరలో సరిగ చూసుకోకుండ చోరి అంటు పోలీసులకు మీడియాకు సమాచార మిచ్చాదని తేలిందిం.దీనికి సంబందించి.గ్రామానికి చెందిన తలపల హజరత్తయ్య ఇంట్లో అర్ధరాత్రి చోరి జరిగిందని ఈసంఘటనలో దాదాపు 3లక్షల నగదు,షుమారు ఐదు సవర్ల బంగారం అపహరణ గురైందని ఇంటి యజమాని కుటుంభ సభ్యులు గగ్గోలు పెట్టారు.ఇది మండలంలో దావనంలా వ్యాపించింది.సమాచారం అందుకున్న ఎస్ఐ లతీవు స్నీష తన సిబ్బందితో బాదితుని నివాసానికి వెళ్ళి విచారణ చేపట్టింది.మేడం తాను తొందరపాటులో చేసిన తప్పిదమది.దొంగతనం జరిగిందని ముందు బావి ంచాము .కాని తన భార్య ఇల్లంతా మరోసారి వెతికి బ్యాగులో నగదు,నగలు వున్నాయని బీరువాలో పెట్టింది ఈ లోపల మీరు రావడం జనం గుమికూడడం జరిగిందని వివరించాడు.దీంతో కద సుఖాంతమైంది.

తాగేటివారిపాలెంలో పోషణ్ ఫఖ్వాడ

జలదంకి,ఏప్రేల్16,ప్రభాతవార్త:జలదంకి మండలం ఎల్ఆర్ అగ్రహారం పంచాయతి పరిదిలోని తాగేట వారిపాళెం అంగన్‌వాడి కేంద్రంలో గురువారం పోషణ్ ఫఖ్వాడ కార్యక్రమం నిర్వహిం చారు. సూపర్‌వైజర్ సుహాసిని ఈ పఖ్వాడలో పాల్గొని తల్లులు ,గర్భవ తులకు పలు విలువైన సూచనలు సలహాలు ఇచ్చారు పిల్లలకు సాంప్రదాయ వంటలే తినిపించాలని చెప్పారు .జంక్ ఫుడ్స్‌కు దూరంగ పెట్టాలని తెలిపారు. టివి లకు,సెల్ ఫోన్‌లకు ఎంత దూరంగ వుంచితే అంత మంచిదని ఆట,పాటలపై వారికి మనసు మళ్ళేల చూడా లన్నారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి అంగన్‌వాడి కార్యకర్తలు నూర్జహాన్ ,మజ్ను,ప్రమీల,తల్లులు,పిల్లలు,గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

ఎండల తీవ్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :తహశీల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి

కొడవలూరు,ఏప్రిల్ 16 ప్రభాతవార్త: మండలంలో రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని స్థానిక తహశీల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి సూచించారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశముందని ఆమె తెలిపారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ల వద్దని హెచ్చరించారు. బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు గొడుగు, టోపీ వంటివి ఉపయోగించి సూర్య కిరణాల నుండి రక్షణ పొందాలని సూచిం చారు. వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, తగినంత నీరు, మజ్జిగ, పండ్ల రసాలు తీసుకుంటూ శరీరంలో ద్రవాల సమతౌల్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. వ్యవసాయ కూలీలు, నిర్మాణ కార్మికులు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో పనులను తగ్గించుకోవాలని, విరామాలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. ఎండల వల్ల ఎవరైనా అస్వస్థతకు గురైతే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే సంప్ర దించా లని, అధికారులు అవసరమైన సహాయం అందిస్తారని తహశీల్దార్ పేర్కొన్నారు.

బీద సోదరులను జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించడం తగదు

కావలి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : బీద సోదరులను మాజీ సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించడం తగదని నెల్లూరుజిల్లాలో ఆయన బీద సోదరుల గురించి తెలుసుకోకుండా ఎవరో పేపర్‌లో స్క్రిప్ట్ రాసిఇస్తే అది తీసుకొని విమర్శించడం తగదని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద గురువారం విలేకర్లతో మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు అనేక గ్రామాలలో దళితులకు, గిరిజనులకు, ముస్లింలకు అనేక కార్యక్రమాలు చేపట్టి తన సంపాదనలో 25శాతం పేదలకు ఖర్చు పెడుతున్నారన్నారు. ఏ సమస్య వచ్చినా ఆర్థికంగా ఆదుకుంటారని తెలిపారు. ఆయన ప్రత్యక్షంగాని, పరోక్షంగా గాని నాకు పరిచయం లేదన్నారు. అయినా గ్రామాల్లో ప్రతినోట ఆయన చేసిన సాయాన్ని చెప్పుకుంటున్నారని తెలిపారు. దేవాలయాలకు, మసీదులకు, చర్చిలకు ఆర్థికంగా సాయం చేశారని, ముస్లిం సోదరులకు ఒడుగులు వంటి కార్యక్రమాలకు ఆర్థిక సాయం చేశారని తెలిపారు. ఆయనతో నాకు విబేదాలు ఉన్నప్పటికీ అనేక మంది పేదలకు అక్కున చేర్చుకుని అనేక మంది మృత్యుకారులకు, వారి గ్రామాలకు ఎక్కువ సాయం చేశారని పేర్కొన్నారు. ఆయనను మత్స్యకార గ్రామాల్లో కాపు అనే వారని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తిపై అబండాలు వేయడం, రాజకీయం చేయడం తగదన్నారు. బీద సోదరులు ఎలాంటి వారో జిల్లా ప్రజలందరికి తెలుసు అని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి కూడా పేదలకు ఆరోగ్యపరంగా ఎంతో మందికి సాయం చేశారని తెలిపారు. అలాంటి వ్యక్తులను మనం గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. ఎవరు, ఎటువంటి వారో అందరికి తెలుసు అని తెలిపారు. బీద మస్తాన్‌రావు ఎవరిని విమర్శించరని వైఎస్ఆర్ సిపి నాయకులు తెలిసుకొని మాట్లాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనమూరి నరసింహారావు, ప్రసాద్, తిరుపతి, పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో కృష్ణ చైతన్య విజయదుందుభి

బుచ్చి ఏప్రిల్ 16 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీలో ఉన్న కృష్ణ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్‌మీడియట్‌లో విజయదుందుభి మ్రోగించారు. ఈ సందర్భంగా కళాశాల డైరక్టర్లు డాక్టర్ ఆర్.వి కృష్ణారెడ్డి, పి రాణా ప్రమోద్‌రెడ్డి, డీన్. రామాంజనేయులు, ప్రిన్సిఫల్స్ ఏ.వి చిరంజీవి, పి.వి కిషోర్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఇంటర్మీడియట్ చరిత్రలో వీలుకాని సరికొత్త రికార్డు తమ కళాశాల విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్ధిని పి రేవణ లక్ష్మీ (ఎంపిసి) 1000 మార్కులకు 990 తెచ్చుకొని మండల ఫస్టునిలిచిందని అన్నారు. సంగం,దగదర్తి, కొడవలూరు మం డలాలలో ఇప్పటి వరకు ఇంటర్మీడియట్ ఫలితాలలో సాధించిని అద్భుత ఫలితాలు కృష్ణ చైతన్య విద్యా ర్థులు సాధించారని అన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం (ఎంపిసి) ఎం.వి ధర్మేంద్ర 470 మార్కులు 465 మార్కులు సాధించడం జరిగిందని అన్నారు. ఎస్‌కె ఆస్మా ప్రథమసంవత్సరం 464 మార్కులు, కె.సుప్రియా (ఎంపిసి) ప్రథమ సంవత్సరం 464 మార్కులు,ఎస్‌కె సాధియా ప్రథమసంవత్సరం 444 (బైపిసి) , పి.సాయినిహాశ్రీ 476(సిఇసి)మార్కులు సాధించినట్లు తెలిపారు.విద్యార్థులను అభినందించారు.

ఒక్క రోజు శిశువుకు అపోలో హాస్పిటల్‌లో అరుదైన మెదడు శస్త్ర చికిత్స విజయవంతం

నెల్లూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరులోని అపోలో స్పెషాలిటీ హాస్పిటలన వైద్యులు అద్భుతం చేశారు. ప్రాణాపాయ స్థి తిలో ఉన్న ఒక్క రోజు వయసున్న శిశువుకు అ త్యంత అరుదైన మెదడు శస్త్ర చికిత్స ను విజ యవంతంగా నిర్వహించి పునర్జన్మను ప్రసా దించారు. నగరంలోని మరో ప్రైవేటు ఆసుపత్రిలో ప్రసవం జరిగిన సమయంలో శిశువుకు మెదడు కుడి భాగంలో భారీగా రక్తస్రావం జరిగింది. దీని వల్ల శిశువుకు ఫిట్స్, స్పృహ కోల్పోవడం వంటి తీవ్ర లక్షణాలు కనిపించాయి. వెంటనే ఆ శిశువును తల్లిదండ్రులు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌కు తీసు కువచ్చారు. సీటీ స్కాన్ పరీక్షల్లో మెదడులోని కీలక భాగాలపై తీవ్రమైన ఒత్తిడి ఉన్నట్లు తేలింది. చికిత్స చేయకపోతే పక్షవాతం రావడం, వెంటిలేటర్‌పై ఆధారపడడం లేదా మరణం సంభవించే అవకాశం ఉంది. ఆ క్లిష్ట స్థితిలో శిశువును వేరే నగరానికి తరలించడం కూడా ప్రాణాపాయమని వైద్యులు గుర్తించారు. సా ధారణంగా ఇంత చిన్న వయసులో ఇలాంటి సమస్య ఉన్నప్పుడు బతికే అవకాశాలు చాలా తక్కువని వైద్య నిపుణులు చెబుతుంటారు. తక్షణం మెదడుకు శస్త్ర చికిత్స చేయాలని న్యూరో సర్జన్ డాక్టర్ వెంకట్ తల్లిదండ్రులకు తెలియజేయగా వారి అంగీకారంతో నెల్లూరు నగరంలోనే మొదటి సారిగా ఒక్క రోజు వయ స్సున్న శిశువుకు డీకంప్రెసివ్ క్రానియెక్టమీ మరియు మెదడులో పేరుకుపోయిన రక్తపు గడ్డలను తొలగించే శస్త్ర చికిత్సను న్యూరో సర్జన్ డాక్టర్ వెంకట్ , ఆయన బృందం విజయవంతంగా నిర్వహించారు. సర్జరీ సమయంలో రక్త నష్టం, గుండె సంబంధిత సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉన్నప్పటికీ, పీడియాట్రిషియన్లు, అనస్థీషియా నిపుణులసహకారంతో ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. దీనిపై అ పోలో హాస్పిటల్‌లో గురువారం న్యూరో సర్జన్ డాక్టర్ వెంకట్ ఆయన బృందం విలేకర్ల సమావేశం నిర్వ హించి వివరాలను తెలియజేశారు. సర్జరీ అనంతరం శిశువును క్రమంగా వెంటిలేటర్ నుండి తొలగించామని, ప్రస్తుతం బాబు చురుగ్గా ఉన్నాడని, తల్లిపాలు తాగుతున్నాడని, ఎటువంటి పక్షవాత లక్షణాలు లేవని తెలెపారు. ప్రస్తుతం శిశువు పూర్తిగా కోలుకోవడంతో డిశ్చార్జ్ చేశామన్నారు. ఈ చికిత్సలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, యూనిట్ హెడ్ డాక్టర్ బిందు భార్గవి రెడ్డి, పీడియాట్రిషియన్లు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ మహమ్మద్ రఫీ,డాక్టర్ భరత్, అనస్థిషియా విభాగం హెడ్ డాక్టర్ రాజ మోహన్‌రెడ్డి, వారి బృందం కీలక పాత్ర పోషించారని డాక్టర్ వెంకట్ వెల్లడించారు. మరో వైపు తమ బిడ్డ ప్రాణాలతో తిరిగి రావడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. నెల్లూరు అపోలో హాస్పిటల్ వైద్య బృందానికి జీవిత కాలం రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీ మేధా విజయదుందిబి

కావలి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : కావలి పట్టణంలోని శ్రీ మేధ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయదుందుబి మ్రోగించి అందరి ప్రశంసలు పొందారు. సీనియర్ ఇంటర్ ఎంపిసికి చెందిన దామ మాలతి 1000/990 మార్కులు సాధించి పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచారు. బైపీసిలో బి.తనుశ్రీ 1000/926 మార్కులు, సిఈసిలో కె.యశశ్రీ 1000/958మార్కులు సాధించడం జరిగింది. జూనియర్ ఇంటర్ ఎంపిసిలో టి.శ్రావణ్ 446/470, బైపిసిలో కె.అక్షయ 421/455, సిఈసిలో టి.పూజిత 443/500 మార్కులు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్లు, అధ్యాపకులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ పిజానకిరామ్, డైరెక్టర్ బెజవాడ రవికుమార్, రెడ్‌క్రాస్ వైస్.ఛైర్మెన్ కె.హరినాథ్‌రెడ్డి, ఆర్.మల్యాద్రి, ప్రిన్సిపాల్ ఎస్.లోకేష్‌లు తెలిపారు.

రైతుల ధాన్యానికి గ్యారంటీ ధర

- కొనుగోలు కేంద్రాల ద్వారా నిరాటంక కొనుగోలు
- రైతులు సమస్యలు పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ 1967
- జిల్లా ఫిర్యాదు కేంద్రం నెంబర్ 8520879979
- జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు



నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరాటంకంగా కొనసాగుతోందని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పండించే ఆర్‌ఎన్‌ఆర్ 15048, కేఎన్‌ఎమ్ 1638, కేఎన్‌ఎమ్ 733, బిపిటి 5204 రకాల ధాన్యాన్ని స్కూల్, హాస్టల్ విద్యార్థుల అవసరాల కోసం విస్తృతంగా కొనుగోలు చేయాలని ప్రభుత్వం సూచించిందన్నారు. దానికి అనుగుణంగా ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటివరకు 74,353 మెట్రిక్ టన్నులు, రబీ సీజన్‌లో 57 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ కొనసాగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ధాన్యాన్ని ప్రభుత్వానికి విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వల్ల బహిరంగ మార్కెట్‌లో కూడా ధాన్యం ధరలు పెరిగాయని, ఆర్‌ఎన్‌ఆర్ 15048, కేఎన్‌ఎమ్ 1638 రకాల ధాన్యాన్ని రైతులు గిట్టుబాటు ధరకు విక్రయించగలిగారని చెప్పారు. బిపిటి 5204 రకం ధాన్యం ఎక్కువగా కొనుగోలు కేంద్రాల ద్వారానే కొనుగోలు చేసినట్లు తెలిపారు. మార్కెట్‌లో ధరలు తగ్గిన సందర్భాల్లో కూడా కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర లభించిందన్నారు. రైస్ మిల్లర్ల నుండి రూ.100 కోట్ల బ్యాంకు గ్యారంటీ వసూలు చేయడంతో పాటు, మరింత మొత్తాన్ని బీజీల రూపంలో సేకరించేందుకు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు తమ వద్ద ఉన్న ధాన్యాన్ని సమీపంలోని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వానికి విక్రయిస్తే, 24 గంటల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. గోనిసంచులు, జీపీఎస్ అమర్చిన వాహనాలు అందుబాటులో ఉంచి రైతులకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. దళారులు, మధ్యవర్తులను నమ్మి తక్కువ ధరకు ధాన్యం అమ్ముకోవాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని రైతులకు సూచించారు. ప్రస్తుతం ఆర్‌ఎన్‌ఆర్ 15048 రకం ధాన్యం పుట్టి ధర రూ.22,000, కేఎన్‌ఎమ్ 1638 రకం రూ.21,000 వరకు బహిరంగ మార్కెట్‌లో ఉండటంతో రైతులు గిట్టుబాటు ధర పొందుతున్నారని తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో ధరలు తగ్గినా ప్రభుత్వం ఎంత ధాన్యమైనా కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులు ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్నా టోల్ ఫ్రీ నెంబర్ 1967 లేదా జిల్లా ఫిర్యాదు కేంద్రం నెంబర్ 8520879979ను సంప్రదించి తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. జిల్లాలో ఎవరైనా రైతుల నుండి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసినట్లు ఫిర్యాదులు వస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చిందని జేసి ఆ ప్రకటనలో తెలిపారు.

అనుభవం.. విధేయతకు పట్టం

కోట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కమి టీల ను అధిష్ఠానం ప్రకటించింది. 2029 ఎన్నికలను దృష్టిలో ఉం చుకుని క్షేత్రస్థాయిలో కష్టపడే నేతలు, విధేయులకు ప్రాధా న్యతనిస్తూ నూతన కార్యవర్గాన్ని ప్రకటించినట్లు తెలుస్తోంది. పార్టీ పట్ల విధేయత, కష్టపడే తత్వం ఉన్న సీనియర్లు, యువ నేతలకు కమిటీలో అవకాశం కల్పించారు. రాష్ట్ర ప్రధాన కార్య దర్శిగా గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్‌ను నియమిం చారు. చిన్న వయస్సులోనే ప్రజా సమస్యలను పరిష్కరించే నా యకుడిగా గూడూరులో పేరుప్రఖ్యాతులు సంపాదించారు. దీంతో గూడూరు మున్సిపాలిటీ ఛైర్మన్‌గా ఐదేళ్లపాటు పనిచేశారు. 2014 ఎన్నికల్లో గూడూరు ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు. తర్వాత మారిన రాజకీయ పరిస్థితుల కారణంగా తిరిగి తెలుగుదేశం పార్టీలో చేరారు. 2024 ఎన్నికల్లో గూడూరు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ టికెట్ సాధించి విజయం సొంతం చేసుకున్నారు. నియోజకవర్గ పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా ఉండటం, ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి పనిచేస్తూ ప్రధాన కార్యదర్శి పదవి తెచ్చు కున్నారు. కార్యకర్తలు, నాయకులు తమ సమస్యలపై అర్ధరాత్రి ఎమ్మెల్యే సునీల్‌కుమార్ ఇంటి తలుపులు తట్టినా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తారని ప్రజల్లో అపారమైన నమ్మకాన్ని సంపాదించారు. సునీల్‌కుమార్ సేవలను గుర్తించిన పార్టీ అధిష్ఠానం ఆయనకు అత్యంత కీలకమైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవిని అప్పగించారని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

సిబిఎస్ఈ ఫలితాల్లో చరిత్ర సృష్టించిన నారాయణ విద్యార్థులు

-493 మార్కులతో రాష్ట్రంలో ద్వితీయస్థానం కైవశం
-విద్యార్థిని అభినందించిన విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి

నెల్లూరు,ఏప్రిల్15 ప్రభాతవార్త-విద్య కేంద్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన సిబిఎస్ఈ 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి చరిత్ర సృష్టించారు. ధనలక్ష్మీపురం బాయ్స్ క్యాంపస్ విద్యార్థి నూకరెడ్డి సుధీర్ 500 మార్కులకు గానూ 493 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం, జిల్లా లో ప్రథమస్థానాన్ని కైవశం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక గోమతి నగర్‌లోని గోమతి నారాయణ సిబిఎస్ఈ పాఠశాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు గురువారం అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా ఏజిఎం రవివర్మ మాట్లాడుతు తమ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించటం పట్ల విద్యాసంస్థల అధినేతలు నారాయణ, రామాదేవి, జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి లు విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందించారన్నారు. అలాగే సిబిఎస్ఈకి చెందిన నాలుగు పాఠశాలల్లో 436మంది విద్యార్థులు పరీక్షలకుహాజరు కాగా నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించటం గర్వకారణమన్నారు. శశాంక్‌కుమార్ ప్రసాద్ 485, వర్షిణి 483, ప్రీతం 482, వర్షిత481, ఈక్షిత, కీర్తిప్రియ, సౌరభి లు 480 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపరిచారని పేర్కొన్నారు. నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషిచేసిన అందరికి ఆయన ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రిన్సిపాల్ కాంతఇ, ఆర్ఐ ఆదిశేషయ్య, కోఆర్డినేటర్ నూర్ అహ్మద్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అదాని జూనియర్ కాలేజ్ విద్యార్థులు విజయకేతనం

- విద్యార్థులను ఘనంగా సన్మానించిన సీఈవో

ముత్తుకూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త అదాని జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఇంటర్ ఫలితాలల్లో విజయకేతనం ఎగురవేశారు. బుధవారం ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో ముత్తుకూరు ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఆదాని కృష్ణపట్నం పోర్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదాని జూనియర్ కళాశాలలో విద్యార్థులు నూరు శాతం ఫలితాలను సాధించి విజయకేతనం ఎగురవేశారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో నగరం పావని 977 మార్కులు, మారుబోయిన మైధిలి 970 మార్కులు, కొండూరు స్రవంతి 962, మార్కులు సాధించారు. అలాగే కళాశాలలో ఎంపీసి 28, సీఈసీ 8 మంది మొత్తం 36 మంది విద్యార్థులు పాసై నూరు శాతం ఫలితాలను సాధించడం పట్ల ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్ విద్యార్థులను అభినందించారు. అలాగే సిఈసి గ్రూపులో ముత్తుకూరు మండల స్థాయిలో ప్రథమ స్థానం ఎంపీసీలో మండల స్థాయిలో రెండవ స్థానం సాధించడం జరిగింది. ఆదాని జూనియర్ కాలేజ్ మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తుంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జోజయ్య తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో సింహపురి అంతర్జాతీయ పాఠశాలకు జాతీయ పురస్కారం

తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: మండలంలోని పేదూరు గ్రామంలో ఉన్న సింహపురి అంతర్జాతీయ పాఠశాలకు పర్యావరణ పరిరక్షణలో విశేష కృషికి గాను జాతీయ స్థాయి పాఠశాల పురస్కారం లభించింది. ఈ పురస్కారం పాఠశాల ప్రతిష్టను మరింత పెంచింది. ఏప్రిల్ 12న బెంగళూరులోని యలహంక ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల తరఫున నిర్వాహకుడు సతీష్ కుమార్ ఈ పురస్కారాన్ని స్వీకరించారు. దేశ వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణలో విశిష్ట సేవలు అందించిన పాఠశాలలకు ఈ గౌరవం ప్రదానం చేశారు. పాఠశాలలో పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వడం, విద్యార్థుల్లో పర్యావరణంపై అవగాహన కల్పించడం, వాటిని ఆచరణలో అమలు చేయించడం వంటి చర్యలు ఈ పురస్కారం అందడానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. పాఠశాల యాజమాన్యం ప్రతినిధులు డి. శివకుమార్, విజిత దంపతులు, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తూ ఈ గుర్తింపు తమకు మరింత ప్రేరణనిస్తుందని తెలిపారు.

ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో ప్రాంగణ ఎంపికలు

కోట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో ఆశిహి మోడీ మెటీరియల్ ప్రైవేట్ లిమిటెడ్ గుజరాత్ కంపెనీ వారు బిటెక్ ఆఖరు సంవత్సరం చదువుతున్న మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ కంపెనీ ప్రతినిధులు నిశాంత్ చౌహాన్, ఇద్దరు టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ కళాశాలకు విచ్చేశారు. మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో అర్హులైన 53 మంది విద్యార్థులకు మొదట రాత పరీక్ష నిర్వహించారు. అనంతరం ఫేస్ టు ఫేస్ ఇటర్వ్యూ, రెండో రౌండ్‌లో 37 మందికి టెక్నికల్ మరియు హెచ్‌ఆర్ ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ ప్రాంగణ ఎంపికలో మొత్తం ఏడుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం రూ.3 లక్షలు ఇస్తారని కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాంగణ ఎంపికల అధికారి డాక్టర్ కిషాందర్, మెకానికల్ హెచ్‌ఓడి శ్రీహరిరెడ్డి, డీన్ విక్రమ్‌కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పోషణ పక్వాడా ద్వారా అవగాహన

బుచ్చి ఏప్రిల్ 16 ప్రభాతవార్త మండలంలోని దామరమడుగు గుంటకట్ట అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని సూపర్ వైజర్ ఎస్. నిర్మల పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె తల్లులకు ,గర్భవతులకు అవగాహన కల్పించారు. గర్భవతులు సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. నూనె ,చక్కరెలను తగ్గించాలని వివరించారు. పోషకాహారం తయారు చేసుకునే విధానం, ఏ విధంగా తయారు చేసుకుంటే పోషక విలువలు పోకుండా ఉంటాయో కార్యక్రమం ద్వారా తెలియజేశారు. అదే విధంగా ప్లాస్టిక్ కవర్లలలో గాని,డబ్బాలలో గాని ఆహారా పదార్ధాలను నిలువలు ఉంచకుండా చూడాలని ఈ సందర్భంగా వారికిఆహార జాగ్రత్తలపై పలు సూచనలు ఇచ్చారు. ఎన్.సుజాత, జి.సుజాత, ఎఎన్ఎం ఎన్.సుజిత ,ఆశాలు పాల్గొన్నారు.

మర్యాదపూర్వకంగా బీద రవిచంద్రను కలిసిన పాశం

నెల్లూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త-వైద్యం టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ టీడీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్రను నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్‌లోని వారి నివాసం నందు బీదను శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించిన బీద.

మృతుల కుటుంబాలకు 50 వేలు ఆర్థిక సహాయం

చేజర్ల ఏప్రిల్ 16 ప్రభాతవార్త చేజర్ల మండలంలోని చిత్తలూరు గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు సిద్ది మురళీకృష్ణ, సిద్దిహరీష్‌కుమారుల కుటుంబాలకు ఆత్మకూరు మాజీ శాసనస భ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి 50 వేలు ఆర్థిక సహాయం గురువారం అందజేశారు. చిత్తలూరులోని వారి నివాసానికి వెళ్ళిన విక్రమ్‌రెడ్డి మృతికి గల కారణాలను,కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒక్కో కుటుంబానికి 25 వేల వంతున మొత్తం 50 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. చేజర్ల మండలం వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ బోయళ్ళ మాలకొండారెడ్డి వారికి ఒక్కో కుటుంబానికి 10 వేల వంతున ఆర్థికసహాయం అందచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు తెల్లపాటి వెంకటకృష్ణా,వైసిపి నాయకులు పాల్గొన్నారు.

18న ఎమ్మెస్సార్‌లో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్

కావలి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : కావలి పట్టణం కోఆపరేటివ్ కాలనీలోని ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో శనివారం క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి గురువారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ సంస్థలు సుధర్‌ల్యాండ్, ఫస్ట్‌సోర్స్, ఒమేగా హెల్త్ కేర్ సంస్థలు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. డిగ్రీ, బిటెక్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆసక్తిగల అభ్యర్థులు పాల్గొని, ఇతరులకు కూడా సమాచారం అందించి ఈ డ్రైవ్ విజయవంతం చేయాలని సూచించారు. కావలి ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు కళాశాల క్యాంపస్ ప్లేస్‌మెంట్ అధికారి కొండపనాయుడు సెల్‌నెంబర్ 9000660259ను సంప్రదించాలని కోరారు.

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం భేష్ జీసీడీవో శాంతకుమారి

కోవూరు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : కోవూరులోని పీఆర్ఎన్ బాలికోన్నత పాఠశాలలో జరుగుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని గురువారం జీసీడీవో శాంతకుమారి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు అందించిన భోజనాన్ని స్వయంగా తిని చూసి వారిని ప్రత్యేకంగా అభినందించారు. మెనూను సక్రమం గా అమలు చేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయినిని కూడా అభినందించారు. ఇదేస్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని నిర్వాహకులకు సూచనలు ఇచ్చారు.ఈ పాఠశాలలో ఉన్న ఒకేషనల్ కోర్సులను కూడా ఆమె నిశిత పరిశీలన చేపట్టి పలు సూచనలు చేశారు. పదవ తరగతి పూర్తయ్యే లోగా ప్రతి విద్యార్థినికి స్వయం ఉపాధి రంగాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా ఒకేషనల్ ట్రైనర్స్ తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలో కూడా లేని వసతులు ఈ పాంశాలలో ఉన్నాయని, ఇటువంటి మంచి అవకాశాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారుఉర్దూ ఏఎంవో ఖరీమ్ ఖాన్, ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి పలు సూచనలు చేశారు.

జనసంచారంలోకి చుక్కల దుప్పి

సంగం ఏప్రిల్ 16 ప్రభాతవార్త సంగం మండలం సిద్దీపురంలో చుక్కల దుప్పి జనసంచారంలోకి వచ్చి కలకలం రేపింది.పొలాల నుండి గ్రామంలోకి ప్రవేశించి బిత్తర చూపులు చూస్తున్న దుప్పిని పట్టుకొని స్థానికులు అధికారులకు సమాచారం అందించారు.

ప్రశాంతమ్మ ఏపదవిలో ఉన్న ఆ పదవికి వన్నె తెస్తారు వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మీ

బుచ్చి ఏప్రిల్ 16 ప్రభాతవార్త కోవూరు శాసనసభ్యురాలు,టిడిపి బోర్డు మెంబర్, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఏ పదవిలో వున్నా ఆపదవికి వన్నె తెస్తారని వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మీ ప్రశంసించారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏపనిచేసిన ఆలోచించి చేస్తారు. 22 నెలల కూటమి ప్రభుత్వంలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చేస్తున్న సేవలను గుర్తించి ఆమెకు పొలిట్ బ్యూరు సభ్యురాలుగా పార్టీలో సముచిత స్థానం ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ప్రశాంతమ్మ మంత్రి కూడా కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

మంత్రి ఆనం రెండు రోజుల జిల్లా పర్యటన ఖరారు

17న పెంచలకోనలో బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై మంత్రి సమీక్ష
18న సాగునీటి సలహా మండలి సమావేశంలో పాల్గొననున్న మంత్రి ఆనం

నెల్లూరు,ఏప్రిల్ 16 ప్రభాతవార్త రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి జిల్లాలో రెండు రోజుల పాటు విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఏప్రిల్ 17వ తేదీ శుక్రవారం ఉదయం నెల్లూరు నుంచి బయలుదేరి రాపూరు మండలం పెంచలకోన చేరుకుని బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహిస్తారు. సాయంత్రం ఆత్మకూరులో స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పాల్గొని సాయంత్రం తిరిగి నెల్లూరు చేరుకుంటారు. ఏప్రిల్ 18వ తేదీ శనివారం ఉదయం నెల్లూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఐఏబీ సమావేశంలో పాల్గొంటారు.. అనంతరం మధ్యాహ్నం ఆత్మకూరు చేరుకుని స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఈ పర్యటనలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పలు అంశాలపై మంత్రి గారు చర్చించి, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై దిశానిర్దేశం చేయనున్నారు.

గిరిజనుల అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి : ఎమ్మెల్యే

వెంకటాచలం ఏప్రిల్ 16 ప్రభాతవార్త గిరిజనుల చిన్నారుల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కురిచెర్లపాడు గామంలో గిరిజనులకు సంతోషిమాత కంపెనీ ద్వారా విద్యార్థులకు కావాల్సిన క్రీడా సామాగ్రి, క్రికెట్ కిట్లు వాలీబాల్ బ్యాట్లు క్యారం బోర్డ్స్ చిన్నారులకు ఎమ్మెల్యే అందజేశారు. గిరిజనులు చదువుకుంటే వాళ్లకు వచ్చే ప్రయోజనాలు గురించి చైతన్య పరచాలని అధికారులకు సూచించారు. వైసీపీ హయాంలో గిరిజనులకు ఆధార కార్డులు ఇప్పించిన దాఖలాలు లేవన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రత్యేక గ్రీవెన్స్ డే పెట్టి గిరిజనులకు ఆధార్ కార్డులు అందజేశామన్నారు. గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం సర్వేపల్లి నియోజకవర్గం లోని అన్ని కంపెనీలు పూర్తిచేయతునిస్తున్నాయి అన్నారు. నియోజకవర్గంలోనే ఎస్సీ, ఎస్టీ అంగన్వాడి స్కూలుకు గ్యాస్లు కుర్చీలు ఫర్నిచర్, సౌత్ ఇండియా కంపెనీ ద్వారా అందజేశామన్నారు. గిరిజన చిన్నాల కోసం ప్రత్యేక చదువులు తీసుకున్న సంతోషం మాత కంపెనీ ప్రజలకు ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కల్పన ఇంచార్జ్ తాసిల్దారు విజయ్ నాయకులు మండల కన్వీనర్ రాధారెడ్డి, సహకార సంస్థ చైర్మన్ రాధాకృష్ణ నాయుడు, చల్ల నాగార్జున రెడ్డి, మునిస్వామి, మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు